Regd No.H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

సర్వకాలత్ర సరుకునుంచి ఎంచుకొనుటంటి
బనారస్ కతాన్ చీరెలు
Banaras Kathan Sarees
ఇప్పుడే వచ్చాయి...పిటికివే సాటి
బుల్‌చంద్ అండ్ కో
"సిల్క్‌ప్యాలెస్" ఆబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్: 4298
(Khan & Sons)

# ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యన్. సుబ్రహ్మణ్యం




సంపుటి 4 హైదరాబాద్, ఆదివారం 19-4-1959 సంచిక 87

# ఒకరి నిర్బంధం వల్ల కాదు, ఐచ్ఛికంగా ఇండియాలో ప్రవేశం

## దలైలామా విస్పష్ట ప్రకటన

## స్వయంపరిపాలనా ఒప్పందాన్ని చైనా మొదటి నుంచీ ఉల్లంఘించటం సాగించిందని ఆరోపణ

## ప్రజల సహాయంతో దేశం విడిచి రహస్యంగా పలాయనం

**తాను ఇతరుల నిర్బంధంవల్ల ఇండియాకు రావటం జరగలేదని, తాను మనస్ఫూర్తిగా రావాలనుకోవటం వల్లనే రావటం జరిగిందని దలైలామా నేడొక విస్పష్ట ప్రకటన చేశారు.**

టిబెట్ స్వయం పరిపాలనాధికారాన్ని అనుభవించగలదని నిర్దిష్టంగాచాటే 1951 ఒడంబడికను ఉల్లంఘించి, చైనా, టిబెట్ వ్యవహారాలలో జోక్యం కలిగించుకున్నదని దలైలామా ఆరోపించారు.

తనకు ఆశ్రయాన్ని ప్రసాదించినందుకు ప్రధాని నెహ్రూకు, భారత ప్రభుత్వానికి దలైలామా తమ కృతజ్ఞతను వెల్లడి చేసుకున్నారు.

దలైలామా ఇక్కడకు చేరుకున్న వెంటనే జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ తనశరవిస్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటం గురించి తాను ఆలోచించవలసిఉన్నదని. కొంతవిశ్రాంతి తీసుకున్న తరువాత ఇటీవలి సంఘటనలను గురించి పర్యాలోచన జరిపి అవసరమని తోచిన పక్షంలో బాటిని వెల్లడించటం జరుగుతుందని దలైలామా అన్నారు.

ఇటీవల టిబెట్‌లో జరిగిన విషాదకర సంఘటనల పట్ల దలైలామా తమ విచారాన్ని ప్రకటించారు. ఇకపైన మరి కొంత రక్తపాతం జరగకుండా అక్కడి పరిస్థితులు చక్కబడగలవన్న తమ ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

దలైలామా ప్రకటనను ఆయనకు వెంట వచ్చిన అనుచరులలో ఒకరు టిబెటన్ భాషలో చదివారు.

విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. సేథ్ పైత్యోస్టల్ చేయబడిన ప్రకటన ప్రతులను విలేఖరులకు పంచిపెట్టారు. విలేఖరులకు పంచిపెట్టబడిన ప్రకటన పాఠం ఇంగ్లీషులో ఉన్నది.

### టిబెట్ ప్రజలు వేరు, చైనావారు వేరు

దలైలామా చేసిన ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: "చైనా ప్రజలకు, టిబెటన్‌లకు ఏవిధమైనసంబంధం లేదన్న విషయం అందరికీ తెలుసు. టిబెటన్లు వేరు, చైనీయులు వేరు స్వాతంత్ర్యాన్ని కలుపుకొనుటంలో వారన్న తీవ్రమైన ఆకాంక్ష టిబెటన్లలో చాలా కాలంనుంచి ఉండనే ఉన్నది. అనేక సందర్భాలలో ఈ విషయం వెల్లడి చేయబడినట్టు కూడా చరిత్ర రుజువు చేస్తుంది. ఒకప్పుడు చైనీయులు తమ సర్వాధిపత్యాన్ని టిబెట్‌పైన చెలాయించటం, మరొకప్పుడు టిబెట్ స్వతంత్ర దేశంగా వ్యవహరించటం జరుగుతూ వచ్చింది.

ఏదెలాజరిగినా సర్వకాలసర్వావస్థలలోను చైనా తన ఆధిపత్యాన్ని చెలాయించి నప్పుడుకూడా టిబెట్, తన అంతరంగికవ్యవహారాలలో స్వయం పరిపాలనాధికారాన్నిమాత్రం కొనసాగించుకుంటూ వచ్చింది.

### 1951 ఒప్పందం ఉల్లంఘన

1951 లో చైనా ప్రభుత్వం చేసిన ఒత్తిడిమూలంగా, చైనా-టిబెట్ మధ్య ఒక 17 సూత్రాల ఒడంబడిక ఒకటి జరిగింది. అప్పుడు గత్యంతరంలేక టిబెట్ చైనా యొక్క సర్వాధిపత్యాన్ని అంగీకరించవలసివచ్చింది. అప్పుడు ఆ ఒడంబడికలో కూడా టిబెట్ తన సంపూర్ణ స్వపరిపాలనాధికారాన్ని కలిగి ఉంటుందని పేర్కొనబడ్డది. టిబెట్‌కు సంబంధించిన చైనా దేశిక విధానమంతా చైనీయులకు హస్తగతం చేయబడినప్పటికీ, టిబెటన్ల మతం లోను, వారి ఆచార వ్యవహారాలలోను, అంతరంగిక పరిపాలనా విషయాలలోను చైనా ప్రభుత్వం ఏ విధమైన జోక్యం కలిగించుకోదని స్పష్టీకరించబడినదని టిబెట్‌లో చైనా సైన్యాలు ప్రవేశించిన తరువాత, టిబెట్ ప్రభుత్వానికి అంతరంగిక వ్యవహారాలలోకూడా స్వేచ్ఛలేకుండా పోయింది. టిబెట్‌కు సంబంధించిన అన్ని వ్యవహారాలలోను చైనా ప్రభుత్వం జోక్యం కలిగించుకోవటం, తన సర్వాధికారాన్ని చెలాయించటం జరుగుతూ వచ్చింది.

### బౌద్ధ విహారాల విధ్వంసన, లామాలహతులు

1956 లో దలైలామా అధ్యక్షుడుగాను, పంచన్ లామా ఉపాధ్యక్షుడుగాను, చాంగ్ లో హువా చైనా ప్రభుత్వ ప్రతినిధిగాను ఒక పరిపాలన సన్నాహక సంఘం ఏర్పాటు చేయబడినది. యదార్థానికి ఈ సంఘానికి కూడా అధికారాలు ఏమీ లేవు. అన్ని విషయాలలోను చైనా ప్రభుత్వా

[మిగతా 4వ పేజీలో]

### తేజ్‌పూర్ వద్ద పౌరసన్మానం

తేజ్‌పూర్, ఏప్రిల్ 18

దలైలామా నేటి ఉదయం 10-45 గంటలకు తేజ్‌పూర్ చేరుకొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పశాన ఆస్సాం అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ కె. త్రిపాఠీ దలైలామాకు స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి అనారోగ్యకారణాలవల్ల ఇక్కడకు రాలేకపోయారు. డిప్యూటీ కమిషనర్, అస్సాం రైఫిల్స్ దళం ఇన్‌స్పెక్టర్ జనరల్ కూడా దలైలామాకు స్వాగత మిచ్చినవారిలో ఉన్నారు.

అస్సాం రైఫిల్స్‌దళం అధికారి మేజర్ పుంత్ ఇంటివద్ద దలైలామాకు విందు చేర్పాటు చేయబడినది.

దలైలామాతల్లికి, సోదరికి, మేజర్ లాల్ భార్య విందుచేశారు.

దలైలామా వెంట ఆయనసల్లి, సహోదరి, సోదరుడుకూడా వచ్చారు. ఆయన వెంట వచ్చినవారి సంఖ్యమొత్తం 90 వరకుఉన్నది. పై పరివారంలో ఇద్దరు అధ్యాపకులు, ముగ్గురుపూర్వమంత్రులు, గృహపరిచారక బృంద నాయకుడు, మరిముగ్గురు సాధారణగృహ పరిచారకులు, ద్రేయెమొత్తాఖాతి, మరి పెక్కుమంది అధికారులు, సేవకులు ఉన్నారు.

దలైలామా సుమారుగా తేజ్‌పూర్ చేరుకున్న కొంత సేపటికి ఆయనకు ఘనంగా సన్మానం జరిగినది. డరాంగ్ జిల్లా గళశాల మైదానంలో సన్మాన సభ ఏర్పాటు చేయబడినది. వెల రోజుల క్రిందట లాసా మంచి తప్పించుకొన్న తర్వాత ఆయన ప్రజల ముందుకు రావటం ఇదే మొదలు సన్మానంగా దలైలామా టిబెటన్ భాషలో క్లుప్తంగా మాట్లాడారు. సన్మానం సమర్పించిన ప్రజలకు ఆయన కృతజ్ఞత ప్రకటించారు. టిబెట్, చైనా దేశాల మధ్య సంబంధాలు అభివృద్ధిన్న స్థితిలోనే తాను లాసా విడచివచ్చినట్టు ఆయన ప్రకటించారు.

చంకన చంటి పిల్లలను ఎత్తుకొని వచ్చిన పెక్కు మంది స్త్రీలతో సహా మొత్తం పదివేల మంది ప్రజలు సన్మాన సభకు హాజరైనారు. దలైలామా గర్భగుడి వారంతా గంటల కొద్దీ కాచుకొని కూర్చున్నారు. మందహాస వదనంతో దలైలామా కారు నుంచి దిగుతుండగా ప్రజలు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు. ముకుళిత హస్తాలతో దలైలామా ప్రజల ఆదరాభిమానాలకు సమాధాన మిచ్చారు అచారానుసారం జనసమూహంపైకి రోజాపూలు చల్లి ఆయన ఆశీర్వదించారు

సన్మాన సభ 15 నిమిషాలు జరిగినది. దలైలామా తల్లి, సోదరి కూడా సభకు వచ్చారు

పురపాలక సంఘం అధ్యక్షుడు సన్మాన పత్రాన్ని చదివారు బుద్ధ భగవానుని ప్రబోధనలు మూర్తీభవించిన వ్యక్తి అని దలైలామా వర్ణించబడ్డారు. దలైలామా తేజ్‌పూర్ సందర్శించటంతో పట్టణ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైనదనికూడా సన్మానపత్రంలో పేర్కొనబడినది.

### ముసోరీకి రైలులో ప్రయాణం

సన్మాన సభ ముగిసిన వెంటనే దలై

(మిగతా 4వ పేజీలో)

### ఉస్మానియా హాస్పిటల్‌లో నర్సుల హాస్టల్

హైదరాబాద్, ఏప్రిల్ 18

ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆవరణలో నర్సుల హాస్టల్ ప్రెయిస్ స్కూల్‌ను నిర్మించటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం 18.62 లక్షల రూపాయలు మంజూరు చేసినది

నగరంలోని నీలోఫర్, సరోజినీదేవి హాస్పిటల్స్‌లో బెడ్ పేషెంట్స్ వార్డులు విస్తరించటానికి సంబంధించి కూడా ప్రభుత్వం కొన్ని పథకాలను ఆమోదించినదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం రాజధానిలో జనాభా పెరిగి నగరంలోని గాంధీ ప్రభుత్వ హాస్పిటల్స్‌లో రద్దీ విషయం కావటాన్ని పురస్కరించుకొని రాష్ట్రప్రభుత్వం ఈ చర్యలు గైకొంటున్నది

## ఈజిప్టును మింగటానికి రష్యా పన్నుగడ

### ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 16

సోవియట్ యూనియన్ తన ప్రభుత్వాన్ని పడద్రోయటానికి ప్రయత్నిస్తున్నదని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ఒక ఇంటర్వ్యూలో అన్నట్టుగా న్యూయార్కువర్తలు టెలిగ్రాం నేడు వెల్లడి చేసింది.

ఈజిప్టులో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని నెలకొల్పటానికి రష్యా ప్రయత్నిస్తున్నదని, ఆ విధంగా ఈజిప్టులో కాలూనుకుని, ఆఫ్రికా మీదుగా దక్షిణ అమెరికాకు గంతు వేయాలని ఆలోచిస్తున్నదనికూడా అధ్యక్షుడు నాసర్ అన్నట్టు పై వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఇరాక్‌ను ఏకాకిగా తయారు చేయటం పూర్తి అయినదని, ఆ దేశం ఇనుపతెర మరుగున పడిపోయినట్టే భావించాలని కూడా అధ్యక్షుడు నాసర్ అన్నట్టు న్యూయార్కు వర్తలు టెలిగ్రామ్ వెల్లడించింది

కరైకాల్, ఏప్రిల్ 17

పుదుచ్చేరి శాసన సభ ఎన్నికలు జులై రెండవ భాగంలో జరగగలవని రాష్ట్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఏ ఏ దశలలో ఎన్నికలు జరిగేది, ఏ ఏ తేదీలలో పోలింగులు ఏర్పాటు చేయబడేది కాలక్రమాణ ప్రకటింపబడతాయని కూడా పై ప్రకటనలో ఉన్నది.

### అమెరికా నూతన విదేశాంగ మంత్రిగా క్రిస్టియన్ హెర్టర్

అగస్టా, జార్జియా, ఏప్రిల్ 18

అమెరికా విదేశాంగ మంత్రిగా డల్లెస్‌స్థానే క్రిస్టియన్ హెర్టర్‌ను ఐసెన్‌హోవర్ నేడు పేర్కొన్నారు.

### సుల్తాన్ బజార్ వద్ద విషాద సంఘటన

#### బస్సుక్రిందపడి ఒకయువకుని మరణం

హైదరాబాద్; ఏప్రిల్ 18

రెసిడెన్సీ స్క్వేర్ వద్ద సుల్తాన్ బజార్‌లో 1857 స్మారకస్థూపానికి సమీపంగా నేటిఉదయం రాములు అనే ఒక యువకుడు ముషీరాబాద్ నుంచి వస్తున్న ఆర్. టి. సి. బస్సు క్రిందపడి వెంటనే మరణించాడు. అతని సైకిల్ కూడా తుక్కుతుక్కు అయిపోయినది.

బస్సు టేప్ మెంటును గుద్దుకొని స్మారక స్థూపానికి ముందుగా ఉన్న ఖాళీ స్థలంలో ఎగిరిపడినది.

రాములు అనే ఆ యువకుడు ఒక స్థానిక వ్యాపారి వద్ద పనిచేస్తున్నాడట. సుల్తాన్‌బజారు నుంచి ఆబిడ్‌రోడ్ వైపు వెళుతుండగా ఈ ప్రమాదంలో చిక్కుకొని అతడు చనిపోయాడు.

అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీ ఎ. దయాన్ వెంటనే అక్కడికి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవరును పోలీసులు తమ కస్టడీలో తీసుకొని తర్వాత బెయిల్ మీద విడచిపెట్టారు

### "నేను త్వరలో కోలుకోవటం అసంభవం"

#### అమెరికా అధ్యక్షునికి పంపిన రాజీనామా పత్రంలో డల్లెస్ వివరణ

జార్జియా, ఏప్రిల్ 16

సెక్రెటరీ ఆఫ్ స్టేట్‌గా పనిచేయటానికి తగిన ఆరోగ్యం నాకు త్వరలో కలిగగలదన్న ఆశ నాకు లేకుండా పోయిందని తన రాజీనామా పత్రంలో జాన్ ఫాస్టర్ డల్లెస్ నిన్నటి రోజున పేర్కొన్నాడు.

డల్లెస్‌కు సమాధాన మిస్తూ, అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ "మీరు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన రాజకీయవేత్తలు. అమెరికా వైదేశిక విభాగానికి మీరు నాయకత్వం వహించారు. మీరు అందించిన సేవ అమోఘం" అని తెలియపరిచారు.

పై ఉత్తర ప్రత్యుత్తరాలు రెండూ నేటికడ్డ ప్రకటింపబడినాయి.

### ట్రేడ్ యూనియన్ పాఠశాలలు

#### ఎ.ఐ.టి.యు.సి నిర్ణయం

జంషెడ్పూర్, ఏప్రిల్ 17

ట్రేడ్ యూనియన్‌లను గురించి సేవకులకు బోధించే నిమిత్తం బీహార్, ఒరిస్సా, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్‌లలో త్వరలోనే శిక్షణ తరగతులను నిర్వహించటానికి అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నిర్ణయించుకున్నదని ఎ ఐ టి యు.సి ఉపాధ్యక్షుడు డాక్టర్ రనేన్ సేన్ నేడిక్కడ ప్రకటించారు.

బీహార్‌లో జరుగుతున్న ఎ.ఐ టి యు.సి. సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ, డాక్టర్ సేన్, సేవకులకు, ట్రేడ్ యూనియన్ సూత్రాలను, నిబంధనలను గురించి, ట్రేడ్ యూనియన్‌ల వ్యవస్థానిర్మాణాన్ని గురించి బోధించటం అవసరమని, అలా శిక్షణ పొందిన వారే ఏదైనా ట్రేడ్ యూనియన్ నాయకులు కాగలుగుతారని అన్నారు.

## పంచాయతీలకు హెచ్చు బాధ్యతలు

### శాసనసభ వచ్చేసమావేశంలో బిల్లుప్రతిపాదన

మచిలీపట్నం, ఏప్రిల్ 18

గ్రామాలలో రోడ్లు, పారిశుద్ధ్యం, ప్రాథమిక విద్య మొదలైన బాధ్యతలను పంచాయతీ సమితులకు అప్పగించటానికి సంబంధించి ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం తన పరిశీలనలోఉన్న బిల్లుపై త్వరలోనే నిర్ణయాన్ని ప్రకటించగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మొన్న మంగళవారం ఇక్కడ కృష్ణా జిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘం ద్వితీయ వార్షిక సభలో అన్నారు.

జిల్లా అన్ని ప్రాంతాలనుంచి వివిధ ప్రతినిధులు మహాసభకు హాజరైనారు. ఎ.ఐ.సి.సి, కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ పరిశీలనలో ఉన్న పంచాయతీ శాసన సభ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని కూడా ముఖ్యమంత్రి చెల్లడించారు

భూమిశిస్తులో పంచాయతీలకు పన్నెండున్నర శాతం కేటాయించాలని సంఘ కార్యదర్శి శ్రీ సి. హెచ్. కృష్ణమూర్తి గారు చేసిన సూచనలు ప్రస్తావించి ముఖ్యమంత్రి అది జాతీయమంచి సూచనఅనీ, భూమి శిస్తులో పంచాయతీలకు ఒక శాతాన్ని కేటాయించి వాటి బాధ్యతలను ఎక్కువ చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదనీ అన్నారు.

### ఆటల పోటీలపై వినోదపు పన్ను

#### రద్దుచేసే విషయాన్నిగూర్చి రాష్ట్రప్రభుత్వం యోచన

(మా ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 18

క్రీడారంగానికి సంబంధించిన ఆటల పోటీలు, తదితర సంఘటనలపై వినోదపుపన్ను మినహాయించే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది. క్రీడారంగానికి ప్రోత్సాహం ఇవ్వటానికై ప్రభుత్వం అటువంటి మినహాయింపును ప్రవేశపెట్టాలని వివిధ క్రీడాసంఘాల వారు ఇటీవల విజ్ఞప్తిచేసి ఉన్నారు.

ఈ విషయంపై త్వరలోనే నిర్ణయం జరుగగలదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు

### జోగాపూర్‌లో సహకార వ్యవసాయ సంఘం స్థాపన

మంచిర్యాల, ఏప్రిల్ 18

సహకార వ్యవసాయంలో విశ్వాసం కలిగిన ప్రోత్సాహికులు కొందరు ఏప్రిల్ 14వ తేదీన మంచిర్యాలలో శ్రీ సి. మాధవరెడ్డి గారి అధ్యక్షతన సమావేశమై ఆదిలాబాద్ జిల్లాలో, చెన్నూరు తాలూకాలోని జోగాపూర్‌లో ఈ ఎగువ సభ్యులతో సహకార వ్యవసాయ సంఘాన్ని స్థాపించటానికి నిర్ణయం జరిగినది

సభ్యుల పేర్లు: శ్రీయుతులు ఎన్.వి రాజారెడ్డి, ఎమ్.వి. జనార్దన రెడ్డి, సి మాధవరెడ్డి ఎస్ ఎల్. కాంతం, ఎమ్ అర్జున రావు, ఎన్. వి రమణయ్య వి. ఎస్ శర్మ. ఎస్. రామన్న.

శ్రీ ఎ. వెంకట్రావుగారు కమిటీ కన్వీనర్.

భూవసతి లేని నిరుపేదకుటుంబాలకు 50 వరకు ఈ సంఘంలో సభ్యత్వం ఉండగలదు. సాగు సౌకర్యాలతో సహకారవ్యవసాయానికి సరిపడేభూమి 500 ఎకరాల వరకు జోగాపూర్ లో లభిస్తున్నది.

### ఆసఫ్‌నగర్ ఉపఎన్నిక

#### ముగ్గురిమధ్యమాత్రమే పోటీ

హైదరాబాద్, ఏప్రిల్ 18

ఆసఫ్‌నగర్ నియోజక వర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు జరిగే ఉపఎన్నికలో ముగ్గురి అభ్యర్థుల మధ్య మాత్రమే పోటీ జరుగగలదు నామినేషన్లు అంగీకరించబడిన అయిదారు అభ్యర్థులలో ఇద్దరు నేడు ఉపసంహరించుకొన్నారు.

పోటీకి నిలచిన వారి పేర్లు: నరసింగ ప్రసాద్ జైస్వాల్ (కాంగ్రెస్) మహమ్మద్ మాజీరుద్దీన్ (స్వతంత్ర) వందే మాతరం రామచంద్రరావు (స్వతంత్ర)

పోలింగ్ మే 10 వ తేదీన.

### కార్మికులపై లాఠీలు, బాష్పవాయు ప్రయోగం

#### కలకత్తాలో

కలకత్తా, ఏప్రిల్ 18

హౌరాలోని "ఐరన్ వర్క్స్" ఫ్యాక్టరీముందు అల్లరి చర్యలకు పూనుకొన్న కార్మికులను అదుపులో పెట్టటానికిగాను పోలీసులు నేడు లాఠీలు, బాష్పవాయువుప్రయోగం జరుపగా 12 మంది గాయపడ్డారు.

తొలగించబడిన సహచర కార్మికులను తిరిగి పనిలోకి చేర్చుకోవాలన్న విషయంపై యజమానులకు నచ్చచెప్పటానికి గాను ప్రక్కనేఉన్న ఒక ఫ్యాక్టరీముందు వందలకొలది కార్మికులు పోగయి, తమ యత్నం విఫలం కావటంతో "ఐరన్ వర్క్స్" ఫ్యాక్టరీ వద్దకువచ్చి తమతోకలసి నమ్మే సాగించవలసిరదిగా వారిని కోరారు. ఐరన్ ఫ్యాక్టరీలోని కూలీలు దానికి అంగీకరించక పోవటంతో వారిపై రాళ్ళు రువ్వి దౌర్జన్య చర్యలకు పూనుకొన్నారు.

పోలీసులు లాఠీలు, బాష్పవాయువు ప్రయోగించి 52 మందిని అరెస్టు చేశారు.

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 17

ప్రధాని నెహ్రూకు అధ్యక్షుడు టిటో ఒకవ్యక్తిగత సందేశాన్ని పంపుతున్నట్టు యుగోస్లావియా అధికారి ఒకరు నేడిక్కడ అన్నారు.

## ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మరొక తాత్కాలిక ఒప్పందం

### సింధు జలాల వినియోగంపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

సింధు జలాల వివాదంపై చర్చల సందర్భంలో అంతర్జాతీయ అభివృద్ధి, పునర్నిర్మాణ బ్యాంకు మధ్య వర్తిత్వం క్రింద ఇండియా, పాకిస్తాన్ దేశాలు మరొక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నట్టు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ మంత్రి వెలువరించిన ఒక ప్రకటన తెలుపుతున్నది.

ఈ ఒప్పందం ప్రకారం సింధు జలాల వినియోగానికి సంబంధించి 1959 ఏప్రిల్ 1 నుంచి 1960 మార్చి 31 వ తేదీవరకు ఉభయ ప్రభుత్వాలమధ్య తాత్కాలికమయిన ఏర్పాట్లు జరిగినవి.

పశ్చిమ నదులలోని జలాలస్థానే పాకిస్తాన్ ఎంత నీటిని అందజేయ గలిగేదీ నిర్ణయించుకొన్న తర్వాత ఉభయులకీ అంగీకారయోగ్యమైన ప్రకారం మూడు తూర్పు నదులలో నుంచి (రావీ, బియాస్, సట్లెజ్) భారత ప్రభుత్వం అదనంగా నీటిని తీసుకోవటానికి ఒప్పందంలో అవకాశాలు కల్పించబడినవి.

ఒప్పందంపై వాషింగ్‌టన్‌లో నిన్న ఏప్రిల్ 17వ తేదీన సంతకాలు జరిగాయి పాకిస్తాన్ తరఫున అజీజ్ అహమ్మద్ (అమెరికాలో పాక్ రాయబారి) భారత ప్రభుత్వం తరఫున శ్రీ ఎన్.డి. గులాటీ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖలో అదనపు కార్యదర్శి) సంతకాలు చేశారు.

### గాంధీ మహాత్ముడు నివసించిన కుటీరం

#### నెహ్రూ సందర్శన

వార్ధా, ఏప్రిల్ 18

సేవగ్రామ్‌లో గాంధీ మహాత్ముడు నివసించిన కుటీరాన్ని ప్రధాని నెహ్రూ నేడు దర్శించి 25 నిమిషాలు అక్కడ గడిపారు తమిళనాడులో పర్యటన పూర్తి చేసుకొని నేటి ఉదయం నాగపూర్ నుంచి శ్రీ నెహ్రూ ఇక్కడికి వచ్చారు. తర్వాత ఆయన ఇక్కడ నుంచి యోటమాల్ జిల్లేరి వెళ్ళారు.

జకార్తా, ఏప్రిల్ 16

ఇండోనీషియా సైన్యం నిన్నరాత్రి పి ఐ.ఎ. వార్తా సంస్థను మూసివేసినది. అంతకు ముందు సైన్యం నాల్గు వార్తాపత్రికలనుకూడా మూసివేసినది.

బట్టలకు ధరలు నిర్ణయించి ఉంచిన ఏకైక షాపు
బిజె సేల్స్ ఎంపోరియం
మొదటి ఫ్లోర్, కపూర్‌చంద్ బిల్డింగ్,
సుల్తాన్ బజార్ క్రాస్, హైదరాబాద్, ఫోన్: 5427.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు. తూర్పుగోదావరి జిల్లా
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలిముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు
హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్

వికారినామ సంవత్సరం

ఆదివారం, ఏప్రిల్ 19, 1959

చైత్ర శుద్ధ ఏకాదశి

ఏకాదశి సా॥ 6-37

మఖ ఉ॥ 11-15

వర్జ్యం సా॥ 7-04 మొ॥ 8-37కు

# ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు

సంపాదక వర్గం: 4402

మేనేజ్‌మెంట్: 4950

ఆదివారం, ఏప్రిల్ 19, 1959


## డల్లెస్ నిష్క్రమణ

అవలంబించిన విధానాలు, అనుసరించిన సిద్ధాంతాలు ఎటువంటివైనప్పటికీ ప్రపంచ రాజకీయ రంగం నుంచి డల్లెస్ నిష్క్రమణ, దానికి ప్రోద్బలించిన పరిస్థితులు ఎవరికైనా విచారాన్ని కలిగిస్తాయి.

అమెరికా విదేశాంగ మంత్రుల్లో డల్లెస్ అంత తీవ్ర విమర్శకు గురిఅయిన వ్యక్తి గాని, అపకీర్తి తెచ్చుకొన్న మనిషిగాని ఇటీవల కాలంలో బహుశా మరొకడు లేడు.

ప్రత్యేకించి ఆసియా, ఆఫ్రికా దేశాలలో డల్లెస్ విధానాలు అమెరికా అంటే ఆగ్రహాన్ని పుట్టించడమేగాక రోత పుట్టించే పరిస్థితులకు కూడా దారితీశాయి.

తటస్థ విధానం అంటే డల్లెస్‌కు గిట్టదు; "సహజీవనం" గాని, పంచశీల సిద్ధాంతాలు గాని అసలే గిట్టవు. కమ్యూనిస్టు వ్యతిరేకత పేరిట డల్లెస్ ప్రపంచ రాజ్యాలన్నిటినీ "సైనిక ఒడంబడికల" నేవల క్రిందికి తీసుకురావటానికి ప్రయత్నించాడు. రష్యాకు వ్యతిరేకంగా తనతో జేరిన వారంతా మిత్రులు, జేరని వారు శత్రువులు. ఈ విషయంలో రాజీ లేదు. డల్లెస్ విధానాలన్నీ ఈ ప్రాతిపదిక మీదనే రూపొందించ బడ్డాయి.

సమితిలో చైనాకు సభ్యత్వం ఇవ్వాలన్న విషయంపై సాటి పశ్చిమ రాజ్యాలన్నీ దాదాపు సుముఖత కనపర్చినప్పటికీ (ఐసెన్‌హోవర్ కూడా అంగీకరించినట్టు వినికిడి) డల్లెస్ మట్టుకు ఒక్కమెట్టు కూడా దిగలేదు.

చట్ట ప్రకారం అయితే అమెరికా విదేశాంగ విధానాన్ని నిర్ణయించవలసినది ఐసెన్‌హోవర్. కాని డల్లెస్ విదేశాంగ మంత్రిగా ఉన్నంత కాలం అటువంటి దానికి అతడు అవకాశం ఇవ్వలేదు. లెబనాన్‌లో సాయుధజోక్యం గాని, క్విమోయ్ దీవుల విషయంలో దాదాపు యుద్ధానికి తలపడటం గాని, ఇవన్నీ డల్లెస్ ప్రోత్సాహంమీదనే జరిగాయి.

"పరిస్థితిని యుద్ధం పొలిమేరలకు లాక్కు వెళ్ళటం" అనే విశేషణం డల్లెస్ ఇటువంటి పరిస్థితుల్లో సంపాదించుకున్నదే. అయితే ట్రూమన్ కాలంలో జరిగినట్టు డల్లెస్ విదేశాంగ మంత్రిగా ఉన్న కాలంలో కొరియా యుద్ధం లాంటి సంఘటన లేమీ జరుగలేదు. రెండుగా చీలిపోయిన ప్రపంచానికి అమెరికా తగ్గవున నాయకుడుగా డల్లెస్ సాగిన కమ్యూనిస్టు వ్యతిరేక విధానంలో రాజీ అన్నది లేకుండా బింకంగా ప్రవర్తించడం జరిగిందే తప్ప తొందరపడి యుద్ధానికి దిగడం లాంటి పరిస్థితిని మట్టుకు ఎట్టి పరిస్థితుల్లో సంభవించనివ్వలేదు. సూయజ్ సంఘటనలో కాస్త తొందరపడితే ప్రపంచయుద్ధం సంభవించేదే. సైనిక చర్య సాగించినది తోటి మిత్ర రాజ్యాలైన బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలవారే అయినప్పటికీ డల్లెస్ మొహమాటం అన్నది లేకుండా దానిని ఖండించాడు.

పై విషయాలన్నీ డల్లెస్‌ను గూర్చి రెండు ముఖ్య విషయాలు సూచిస్తున్నాయి: ఒకటి కమ్యూనిస్టు వ్యతిరేకత కావచ్చు, ఏదైనా కావచ్చు, నమ్మిన సిద్ధాంతంలో రాజీ అన్నది లేకుండా వ్యవహరించటం; రెండవది పశ్చిమ రాజ్యాల విధానాన్ని తనే నిర్దేశకుడుగా అత్యంత సమర్థతతో నిర్వహించటం.

మంచి చెడ్డల విషయం అలా ఉంచి రెండుగా చీలిపోయిన ప్రపంచంలో ఒక పక్షానికి చెందిన ప్రముఖ వ్యక్తి తీవ్రమైన అస్వస్థత కారణగా రాజకీయ రంగంనుంచి నిష్క్రమించవలసి రావటం విచారకరమే.

## రష్యా నుంచి 198 వేల టన్నుల ఉక్కు కొనుగోలు

### లోక్ సభలో సర్దార్ స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

వర్తమాన సంవత్సరంలో భారతదేశం రష్యా నుంచి 198,000 టన్నుల ఉక్కును కొనుగోలు చేస్తుంది.

కేంద్ర గనుల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు ఒక ప్రశ్నకు సమాధానమిచ్చిన సందర్భంగా పై విషయాన్ని వెల్లడించారు.

ఉక్కు కొనుగోలు విషయమై రష్యాతో సంప్రతింపులు పూర్తయినవనీ, త్వరలో ఒక ఒప్పందం జరుగనున్నదనీ కూడా ఆయన వెల్లడించారు.

## రుమేనియా ప్రభుత్వ విద్యార్థి వేతనాలు

### ఆంధ్రా విద్యార్థి శ్రీ జె. సుబ్బారావు ప్రభృతులకు మంజూరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

1958-59 లో రుమేనియాలో పోస్టుగ్రాడ్యుయేటు శిక్షణ లేదా పరిశోధనా నిమిత్తం రుమేనియా ప్రభుత్వం ఈ క్రింది అభ్యర్థులకు విద్యార్థి వేతనాలను మంజూరు చేసినట్లు వైజ్ఞానిక పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ వారు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

అభ్యర్థుల పేర్లు, శిక్షణ లేదా పరిశోధనా విషయం దిగువ పేర్కొనబడ్డాయి.

శ్రీ డి.కె. రాయ్ (పశ్చిమబెంగాల్) భూగర్భ శాస్త్రం, శ్రీ జె. సుబ్బారావు (ఆంధ్ర) భూగర్భ శాస్త్రం, శ్రీ టి.కె. దేవ్ (అస్సాం) పెట్రోలియం గనుల శాస్త్రం, శ్రీ రవీంద్ర గుప్త, (ఉత్తర ప్రదేశ్) పెట్రోలియం శుద్ధి శాస్త్రం, శ్రీ వి. బి. వి. రాజన్ (మద్రాసు) పెట్రోలియం శుద్ధిశాస్త్రం.

## బందిపోటు దొంగల అఘాయిత్యం

### గిరిజనాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన 50 వేల రూపాయల అపహరణ

ఇంఫాల్, ఏప్రిల్ 17

ఏప్రిల్ 13వ తేదీన కొందరు బందిపోట్లు గిరిజన సంక్షేమశాఖకు చెందిన ఒక సబ్ డివ్యూటీ కలెక్టర్ నుంచి 50 వేల రూపాయలకు పైగా దోచుకుపోయినట్టు అధికారిక వార్తలవల్ల తెలుస్తున్నది.

పై దాడి జరిగినప్పుడు, ఆ సబ్ డివ్యూటీ కలెక్టరుతో ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, 5 గురు సాయుధ రక్షక భటులు మాత్రం ఉన్నారట

గిరిజన ప్రాంతాలలో జరుగవలసి ఉన్న అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం పంచిపెట్టడానికి పై మొత్తం తీసుకుపోబడుతున్నదని, దారిలో పై దుస్సంఘటన జరిగిందని, పోలీసులకు, బందిపోటులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఒక బందిపోటుదొంగ కాల్చివేయబడినాడని ఒక కానిస్టేబుల్ గాయపడినాడని తెలుస్తున్నది.

## సత్వరాభివృద్ధికి సహకారమే ఏకైక మార్గం

### బహిరంగ సభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

ట్యూటికొరిన్, ఏప్రిల్ 16

వ్యవసాయదారుల సత్వరాభివృద్ధికి, సహకార విధానాన్ని మించిన మరొక పథకమేదైనా ఉంటే దానిని ఎవరైనా సరే ప్రకటించవచ్చునని ప్రధాని నెహ్రూ నేడిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో సవాలు చేశారు.

నాగపూర్ తీర్మానాలను గురించి ప్రస్తావిస్తూ, అవి మంచివి కావటంవల్ల కలిగే ప్రయోజనమేమీ లేదని, ఇంతకంటె మరొకటేదైనా చేస్తే మంచిదేమో అని అస్పష్టంగా సూచించటంవల్ల కలిగే ప్రయోజనం అంతకంటె లేదని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

"ఏదైనా ప్రతిపాదన ఎవరైనా చేయగలిగితే చేయాలి; లేదా ఊరుకోవాలి అంతేగాని ఇది మాత్రం సరిగా లేదు అంటే నేను ఒప్పుకోను" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"సహకార విధానం ప్రాతిపదికగా ఉండటం మంచిదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. కొన్ని అవాంతరాలను తొలగించుకొనటానికి మనం ఇంతకుపూర్వం అనుభవించిన దానికన్నా అవలంబించాము. ప్రస్తుతం మనం కొన్ని లక్ష్యాల సాధనకు ప్రయత్నిస్తున్నాం. అందుకనే మనకు సహకారం చాలా అవసరం. మనకు సహాయ నిరాకరణమే కాదు, మరే ఇతర నిరాకరణ విధానం పనికిరాదు. మనకు కావలసిందల్లా సహకారం."

సహకారం సత్ఫలితాలను ప్రసాదించటమే కాకుండా, మనకు ఒక విధమయిన స్థాయిని లభింపచేస్తుందని, సమస్యల పరిష్కారానికి తగు మార్గాన్ని సూచించ గలుగుతుందని, సాంఘిక జీవనానికి ఒక ఉన్నత స్థాయిని లభింపచేస్తుందని కూడా ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు. ప్రజా స్వామిక విధానాన్ని అంగీకరించటం జరిగింది కాబట్టి సహకార విధానాన్ని కూడా ఐచ్ఛికంగా అవలంబించటానికి మనం తయారుకావాలని ప్రధాని నెహ్రూ అన్నారు.

## ఉత్తర దేశంలో దక్షిణాది భాషలకు ప్రచారం

### బొంబాయి విశ్వవిద్యాలయం నిర్ణయం

బొంబాయి, ఏప్రిల్ 17

బొంబాయి విశ్వవిద్యాలయంతమిళ, మలయాళ భాషలలో సర్టిఫికేట్ కోర్సులను నిర్వహించవలసినట్టు, దానికోసం ఆ రెండు భాషలలోను ఇద్దరు ఉపన్యాసకులను నియమింపనున్నట్టు తెలుస్తున్నది

పై ప్రతిపాదనను సిండికేట్ అంగీకరించినదని, ఏప్రిల్ 25 వ తేదీన జరుగనున్న సెనేట్ సమావేశంలో పై ప్రతిపాదన పరిశీలింపబడుతుందని భావింపబడుతున్నది.

ఉత్తర హిందూదేశంలోని ముఖ్యమైన విశ్వవిద్యాలయాలలో దక్షిణదేశ భాషల అధ్యయనానికి అవకాశం కల్పింపవలసినదని విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమిషన్ చేసిన ప్రతిపాదనను అనుసరించి పై నిర్ణయం గైకొనబడినట్టు తెలుస్తున్నది.

పై ప్రతిపాదన ప్రకారం, దానికి అయే ఖర్చులో 50 శాతం కమిషన్ భరించటం జరుగుతుంది.

## రష్యన్ దౌత్యాధికారి బహిష్కరణ

### సోవియట్ ఆక్షేపణకు అర్జెంటైనా సమాధానం

బ్యూనస్ ఆయిర్స్, ఏప్రిల్ 15

సోవియెట్ దౌత్యాధికారిని దేశంలో నుంచి బహిష్కరించటానికి తగిన కారణాలు తమ వద్ద ఉన్నాయని రష్యా ఆక్షేపణకు సమాధానమిస్తూ అర్జెంటైనా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

అర్జెంటైనా చర్యను అమిత్ర చర్యగా పరిగణిస్తామని రష్యా ఆక్షేపణ తెల్పినది. అయితే "సోవియెట్ దౌత్యాధికారుల ప్రవర్తనకూ, భద్రతకు భంగకరంగా ఉన్నందున వారిని బహిష్కరించామని" అర్జెంటైనా నేడు ప్రకటించినది.

"మా అంతరంగిక వ్యవహారాలలో ఇతరుల జోక్యాన్ని సహించమని" కూడా అర్జెంటైనా ప్రకటించినది.

గత వారం నికోలాయ్ జెరోవ్ అనే రష్యన్ దౌత్యాధికారిని అర్జెంటైనా బహిష్కరించిన విషయం పాఠకులకు విదితమే. మరిముగ్గురు రష్యన్ దౌత్యాధికారులను కూడా దేశంలో ఉండదగని వారిగా అర్జెంటైనా ప్రకటించినది. కాని వారిని దేశం నుంచి వెళ్ళిపోవలసినదని మాత్రం ఆదేశించలేదు.

## పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

### బ్యాంకుల ఆదాయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

1957 లోకన్నా 1958 లో బ్యాంకుల ఆదాయాలు దిగ్గాయని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఏప్రిల్ 16 వ తేదీన లోక్ సభలో శ్రీ రామ్‌కిషన్ గుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ధృవపరిచారు. అన్ని బ్యాంకుల వద్ద నుంచి వివరాలు అందనందున, మొత్తం మీద బ్యాంకింగు వ్యవస్థ ఆదాయాలు ఎంతవరకూ పడిపోయాయో చెప్పడం వీలుపడదని కూడా ఆయన అన్నారు.

### పరపతి సమాచార శాఖ

పరపతి సమాచార శాఖ స్థాపన పథకాన్ని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరసరపరిచిందా అని ఏప్రిల్ 15 వ తేదీన లోక్‌సభలో శ్రీ పరమ్‌దేవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ పథకాన్ని గురించి తమ అభిప్రాయం తెలియజేయమని బ్యాంకులను కోరడమయినదనీ, కొన్ని ఇంకా జవాబు యివ్వలేదనీ, మరికొన్ని బ్యాంకులు ఆ పథకం అమలుకు నిర్వహణ రీత్యానూ, చట్టరీత్యానూ కొన్ని ఇబ్బందు లున్నాయని తెలియచేశాయనీ, ఈ విషయమై నిర్ణయం తీసుకునేముందు జాగ్రత్తగా అన్ని అంశాలను పరిశీలించవలసివుందనీ కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా అన్నారు.

## శాస్త్రి ప్రభుత్వాలచే బియ్యం సేకరణ

కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌లో తమంతతాముగా అమ్ముతామని వచ్చిన వారివద్ద నుంచీ, సేకరణ పద్ధతుల ద్వారానూ బియ్యాన్ని కొంటున్నారు కేరళ ప్రభుత్వం కూడా ఆంధ్ర ప్రదేశ్‌లో మిల్లు యజమానుల వద్ద నుంచీ, వ్యాపారుల వద్ద నుంచీ బియ్యం కొంటున్నారు. పాలఘాట్ మొదలైన మిగులు జిల్లాలలో తమంతతాముగా అమ్మదలచిన వారివద్దనుంచి కేరళలో ఆ రాష్ట్ర ప్రభుత్వం కొంత బియ్యం సేకరిస్తున్నారు. మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మిల్లు యజమానుల వద్దనుంచీ, వ్యాపారులూ, తదితరులవద్ద నుంచీ బియ్యాన్ని, ధాన్యాన్ని సేకరిస్తున్నారు.

ఏప్రిల్ 15వ తేదీన లోక్‌సభలో శ్రీ వాడియార్ అడగినఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి పై విషయం తెలియజేశారు.

మైసూరు రాష్ట్రంలో సేకరణ పద్ధతి రైతులకు నష్టదాయకమన్న విషయం

[మిగతా 4వ పేజీలో]

# దక్షిణ రైల్వే సాధించిన విజయాలు

### రైల్వే వారోత్సవాల సందర్భంలో డెప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ బారువా రేడియో ప్రసంగం

మద్రాసు, ఏప్రిల్ 16

దక్షిణ రైల్వే మీద జరిగే రవాణాలను పరిశీలిస్తే ఉత్తరం నుంచి దక్షిణానికి వాడక సరుకులు ఎక్కువగా రవాణా అవుతున్నట్లు దక్షిణం నుంచి ఉత్తరానికి రవాణా అయే సరుకు బహుస్వల్పమనీ తేటపడుతుంది దక్షిణ రైల్వే సీనియరు డెప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్ ఎన్. బారువా రైల్వేవారోత్సవాల సందర్భంలో మొన్న ఏప్రిల్ 16 వ తేదీ రాత్రి ఆకాశవాణి మద్రాసు కేంద్రం నుండి సాగించిన ప్రసంగంలో అన్నారు. ఈ రవాణాలో అధిక భాగం బ్రాడ్‌గేజ్ ద్వారా నే సాగుతోందని, దక్షిణ రైల్వే మొత్తం నిడివిలో బ్రాడ్ గేజ్ నూటికి 80 వంతులలోనే అయినా మొత్తం టన్నుమైళ్ళలో నూటికి 75 వంతులు పైగా బ్రాడ్ గేజ్ ద్వారానే రవాణా అవుతోందనీ శ్రీ బారువా చెప్పారు.

ఆయన తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు:

"1951 ఏప్రిల్‌లో అవతరించిన దక్షిణ రైల్వే మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూర్ రాష్ట్రాలకు బొంబాయిలోని ఒక ప్రాంతానికి ఉపయోగపడుతున్నది ఇందులో 96 మైళ్ళ "నేరోగేజ్" తో సహా 6,159 మైళ్ళు, నిడివిగల రైలు మార్గాలు ఉన్నాయి. బ్రాడ్‌గేజ్ రైలు మార్గాల నిడివి 1,807 మైళ్ళు మద్రాసు నుంచి బొంబాయి, ఢిల్లీ, కలకత్తాలకు మూడు ముఖాలుగా ఈ మార్గం వ్యాపించి ఉంది. 4,256 మైళ్ళ నిడివిగల మీటరుగేజి రైలు మార్గం ఆంధ్ర ప్రదేశ్ తూర్పు కోస్తాలో బందరు నుంచి ఉత్తరాన పూనా పట్టణానికి, దక్షిణాన త్రివేండ్రం, ధనుష్కోటిలకు విస్తరించి వుంది. బీహార్, ఒరిస్సాలలోని ఉక్కు ఫ్యాక్టరీలూ, ఇతర పెద్ద పరిశ్రమలూ ఉత్పత్తి ప్రారంభించినప్పుడు ఉత్తరం నుంచి దక్షిణానికి రవాణా మరింత ఎక్కువై ఉత్తర దిశగా సాగేరవాణాకు దక్షిణదిశగా సాగే రవాణకు మధ్య వ్యత్యాసం మరింత ఇనుమడిస్తుంది. అయితే దక్షిణ భారతంలో ఖనిజ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతోంది. అనేక రకాల పరిశ్రమలు స్థాపించబడుతున్నాయి. అందువల్ల రవాణా సామర్థ్యాన్ని ఇంకా పెంపొందించడం అవసరం అవుతుంది. ప్రథమ ప్రణాళికలో రైల్వే పునరుద్ధరణకు రూ 30 కోట్లు ఖర్చుతో కూడిన పథకం చేర్చబడింది.

"ద్వితీయ ప్రణాళికలో రైల్వే అభివృద్ధికిగాను 134 కోట్ల రూపాయలు కేటాయించబడినవి ఈ రైల్వేరవాణా సామర్థ్యాన్ని పెంపొందించడమే ప్రణాళిక ప్రధాన లక్ష్యం. ద్వితీయ ప్రణాళిక అంతం అయే నాటికి, వాల్తేరు, విజయవాడ వద్ద నుంచి బయలుదేరే వాగన్ల సంఖ్య 350 నుంచి 400 కు, రాయచూర్ నుంచి బయలుదేరే వాగన్ల సంఖ్య 210 నుంచి 300కు పెరుగుతుంది. విజయవాడ నుంచి మద్రాసుకు పోయే వాగన్ల సంఖ్య 700 కు, ఆర్కోణం, జాలారేపేటల మధ్య నడిచే వాగన్ల సంఖ్య 550 కి, జాలారేపేట ఈ రోడ్‌ల మధ్య నడిచే వాగన్ల సంఖ్య 450 కి, రేణిగుంట ఆర్కోణాల మధ్య నడిచే వాగన్ల సంఖ్య 200 కు పెరుగుతుంది. ప్రణాళికలో కేటాయించిన రూ 134 కోట్లలో నూటికి 75 వంతులకుపైగా రైలు మార్గాల రవాణా సామర్థ్యాన్ని పెంచేటన్నులకు అదనపు రైలు ఇంజన్లకు వాగన్లకు, వెచ్చించబడుతుంది.

### పూర్తిచేసిన ప్రాజెక్టులు

"తొలి ప్రణాళికలో ప్రారంభించి, రెండో ప్రణాళికలో పూర్తిచేసిన కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను ఇక్కడ పేర్కొంటాను. వీటిలో మొదటిది క్విలన్-ఎర్నాకులం రైల్వే. దీని నిడివి 61 1/2 మైళ్లు దీనిని నిరుడు జనవరిలో తెరిచారు. పోతే, మరొక ప్రాజెక్టు ఏమిటంటే, రేణిగుంట, గూడూరుల మధ్య మీటరు గేజి రైలు మార్గాన్ని బ్రాడ్ గేజి రైలుమార్గంగా మార్చారు. దీని నిడివి 52 మైళ్ళు. దీనిని 1957 ఆగస్టులో తెరిచారు. దీనివల్ల ఉత్తర భారత దేశంనుండి ఆర్కోణం మీదుగా పళ్ళిమ కోస్తాకు నేరుగా మార్గం ఏర్పడుతుంది. అంటే మద్రాసుమీదుగా వెళ్లవలసిన అవసరం వుండదన్నమాట. పొదనూర్ వద్ద రూ 26 లక్షలతో నిర్మించిన సిగ్నలు వర్క్‌షాపు ఉత్పత్తి ప్రారంభించింది. రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి విజయవాడ, మద్రాసుల మధ్య 101 మైళ్ళ పొడవున, రాజమండ్రి, సామర్లకోటల మధ్య 31 మైళ్ళ పొడవున, ఆర్కోణం, తిరువత్తూర్ల మధ్య 62 మైళ్ళ పొడవున, ఆర్కోణం, రేణిగుంటల మధ్య 28 మైళ్ళ పొడవున ఇంట్రాక్ లైను మార్గాలు వేయడానికి రైల్వేల కర్తవ్యం ప్రజల సహకారంతో నిరంతరకృషి ద్వారా ఈ మహత్తర కర్తవ్యాన్ని నిర్వర్తించగలమని ఆశిస్తున్నాము."

## కొత్త ఫ్రీ ఎక్స్‌టెన్షన్ కేంద్రం

హైదరాబాదు, ఏప్రిల్ 16

పాల్వంచ కేంద్ర కార్యస్థానంగా ఒక కొత్త ఫ్రీ ఎక్స్‌టెన్షన్ కేంద్రం 1959 ఏప్రిల్ నుంచి మంజూరు చేయబడింది. పాల్వంచ, చంద్రుగొండల రెవిన్యూ సర్కిళ్ళు యీ కేంద్రంలో చేర్చబడినవి. ఈ రెండు రెవిన్యూ సర్కిళ్ళ విస్తీర్ణం 626.18 చ.మైళ్ళు. ఈ ప్రాంతంలోగల 79 గ్రామాలలో 88,100 మంది జనాభా కలదు.


## శూలహారిణి

పురాతనశూలలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధి గాంచిన ఓషధం. పైత్యాధిక్యత సంవత్సరములనుంచి యున్నవారు, ఎంత సోడాఉప్పు సేవించియున్నవారు, ఏ వయసులో యున్నవారు, బాగుచేయబడును. ఆపరేషన్ అవసరము లేదు. 15 రోజుల మందు ఖరీదు రు. 30/- ముందుగా రు. 5/- అడ్వాన్సు పంపవలెను.

### అనుభవ వైద్యశాల

హెడ్డాఫీసు వెల్లూరు- ఫోన్:71. బ్రాంచ్: 177, గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు-1. స్టాకిస్టులు: ది పాపులర్ డిస్పెన్సింగ్ ఫార్మసీ ఫార్మాస్యూటికల్స్, స్టేషన్ రోడ్, సికింద్రాబాద్.

(Swastik)

## ప్రకాశ్ లాడ్జ్

మీ స్వంత ఇంట్లో ఉన్నట్టు అనుభూతిని కల్గించే చౌటు-రుచికరమైన ఆహారం, మర్యాదతో కూడిన ఆతిథ్యం మా ప్రత్యేకత

PRAKASH LODGE PHONE No. 74782

VEGETARIAN BOARDING & LODGING

NEAR MANKALI TEMPLE, SUBASH ROAD, SEC'BAD

ముద్రణ * ప్యాకింగ్

లేఖనము * ర్యాపింగ్‌లకు

## సిర్పూరు కాగితమును

ఉపయోగించండి

ఆర్ట్‌పేపర్, క్రోమో బోర్డులతోసహా అన్ని రకములైన కాగితములను తయారు చేయువారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

## ది సిర్పూర్ పేపర్ మిల్సు లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే


## 21 మంది రైల్వే పనివారికి బహుమతులు

### రైల్వే వారోత్సవం

చివరిరోజున రైల్వేమంత్రిచే పథకాల, సర్టిఫికేట్ల ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రైల్వే సప్తాహోత్సవపు చివరిరోజు, ఈవేళ రైల్వే మంత్రి జగజీవన్ రాం దేశం వివిధ ప్రాంతాలకిచెందిన 21 మంది రైల్వే పనివారికి వారు చేసిన శ్లాఘనీయమయిన సేవకు పారితోషికంగా వెండి పథకాలు 500 రూపాయలు ఖరీదుచేసే చెరొక సర్టిఫికెటు ప్రదానం చేశారు. న్యూఢిల్లీలో ఉత్తర రైల్వే క్రీడాంగణంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రదానోత్సవంలో ఇలా బహుమతులు పొందినవారిలో దక్షిణ రైల్వేనుంచి నలుగురు, కేంద్ర రైల్వేనుంచి ఇద్దరు, ఆగ్నేయరైల్వేనుంచి ఒకరు, మద్రాస్ దగ్గిరి పెరంబూరులోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీనుంచి ఒకరు ఉన్నారు

ఈ సందర్భంలో ప్రకటించిన ప్రధాన పత్రంలో ఈక్రింది ప్రతిగృహీతలను గురించి ఈ ముఖ్యాంశాలు తెలిసాయి:

### దక్షిణ రైల్వే

శ్రీ టి.డి. క్రుజ్ [ఏగ్రేడు డ్రైవరు] పాత ఎమ్ ఎస్.ఎమ్.రైల్వేలో కాగ్జావా పుమేజుదారుగా చేరిన యితగాడు కేవలం కష్టపడి పైకొచ్చాడు. 1958 మార్చి 24 వ తేదీన మద్రాసు-హౌరా మెయిలు, న్యూఢిల్లీ-మద్రాసు ఎయిర్ కండిషన్డు ఎక్స్‌ప్రెస్‌ను మాచవరం దగ్గర దాటే ప్రమాదం జరగకుండా యీయన రక్షించాడు అక్కడ వున్నవి రెండు రైల్వే లైనులు, అసలు మెయిలుబండి రావలసిన లైనుకాక పొరపాటున రెండో లైనుమీదికి, అంటే ఎక్స్‌ప్రెస్ వచ్చే లైనుమీదికి వెళ్ళి ఆగింది. ఎక్స్‌ప్రెస్ నడుపుతున్న యీ డ్రైవరు తన లైనుమీదికి పొరపాటున మెయిల్ బండి వచ్చి ఆగడం సరియైన అదునులో గ్రహించి మెయిల్ బండి యింజనుకు 850 అడుగుల దూరంలో తన యింజనుని ఆపి ప్రమాదంనుంచి ప్రయాణికుల్ని కాపాడాడు. ఈయన 35 పండ్ల సర్వీసుతర్వాత గత అక్టోబరులో రిటైరయ్యారు.

శ్రీ పి. అగస్టిన్ దాసన్ (పోర్టరు) 8 సంవత్సరాల సర్వీసు, 30 సంవత్సరాల వయస్సువున్న యీయన 1956 డిసెంబరు రెండవ తేదీన పేరాలం-కరైకాల్ సెక్షనుమీద ఏదో పనికారుగా నడుస్తూ అక్కడొక రైలు పట్టా విరిగి వుండడం గమనించకపోయి వుంటే పేరాలం నుంచి యింకా కొంచెం సేపట్లో రావలసిన ప్యాసింజరు బండి ప్రయాణికులకు దారుణమైన ప్రమాదం సంభవించి వుండేది. ఆయన వెంటనే పాటికూడి స్టేషనులో గుమాస్తాకి యీ సమాచారం తెలియజేసి ప్యాసింజర్ని కాపాడాడు. అసలు రైలుమార్గం తనిఖీ అన్నది ఆయన డ్యూటీ కాదేకాదు. అందుచేత ఆయన సేవ నిజంగా అమోఘము, అపూర్వము, శ్లాఘనీయమూను.

కె.కే.శ్రీ వి.ఎస్. మస్తాన్ (బ్రిడ్జి ఇన్‌స్పెక్టరు) 1937 లో కేవలం ప్యూనుగా చేరిన యీయన కష్టించి 1957కి బ్రిడ్జి ఇన్‌స్పెక్టరు అయ్యారు. 1959 ఫిబ్రవరి 8న గడగ్-పోలాపూర్ బ్రాంచిమీద ఒక బ్రిడ్జి నిర్మాణం తనిఖీచేస్తూవుండగా ఒక ఇనప అడ్డదూలం వల్ల ప్రమాదం జరిగి మరణించారు. పడిపోతున్న దూలంతోపాటు బ్రిడ్జి నుంచి క్రిందికి పడుతూ ఆ అవసాన సమయంలో ఆయన అరిచిన హెచ్చరిక మూలంగా యింకా కొందరు ఉద్యోగుల ప్రాణాలు ప్రమాదానికి గురికాకుండా దక్కినాయి 47 సంవత్సరాల వయస్సున 21 సంవత్సరాల సర్వీసుతో యీయన కీర్తికాయుడయ్యారు.

శ్రీ వి. రాఘవన్, (గ్రేడు 1 మేస్త్రి) 11 అణాల రోజు కూలితో పని ప్రారంభించిన యీయన మేస్త్రి అయ్యారు. 4,000 రూపాయల కిమ్మత్తు గల ఒక ప్రత్యేకమైన రైల్వే భాగాన్ని యీ దేశంలోనే రెండు వేల రూపాయల కిమ్మత్తుతో తయారు చేయడం యీయనవల్ల సాధ్యపడింది.

### కేంద్ర రైల్వే

శ్రీ తుకారాం సుఖదేవ్ (గాంగ్‌మాన్) 1953 నవంబరు 13 న ఒక గూడ్సుబండి [illegible] లంకె సర్దుతూలేదని తెలుసుకుని యీయన దీంతో సొంజ్జల్ స్టేషనా డ్రైవరు బండిని అరికట్టి 2 మైళ్ళు వెనక్కి వెళ్ళి ముందు స్టేషను దగ్గిరస్టేషన్ మాస్టరుద్వారా బండినిఆపు చేయించారు.

శ్రీ ఎస్. [illegible], రైల్వే రక్షణ దళం రైల్వే వాగన్లుపగలగొట్టే సాయుధులైన దోపిడిగాండ్ల బారి నుంచి తన సహచరుడైన మరొక సైనికుణ్ణి 27 సంవత్సరాల యీ యువకుడు తన ప్రాణాన్ని లెక్కచేయక రక్షించారు ఇతను సర్వీసులో చేరి 2 సంవత్సరాలు మాత్రమే అయింది.

### ఆగ్నేయ రైల్వే

శ్రీ ఎస్. సి. బెనర్జీ రైల్వే రక్షణ దళం 1958 సెప్టెంబరు 9వ తేదీన బాంకూర రైల్వే పోలీసుస్టేషన్లో ఒక సెంట్రీ పోలీసు తిక్కరేగి ఆఫీసరు మీద తుపాకీ కాల్చడం మొదలుపెట్టాడు. శ్రీ బెనర్జీ ఆ సమయంలో శౌర్యం, సాహసం ప్రకటించకపోతే ఆ ఆఫీసరు ప్రాణాలుదక్కి వుండేవికావు.

పెరంబూరు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో వర్క్సు మేనేజరుగా వున్న ఒక అతను చేసిన అనేక సూచనలవల్ల ఎంతో ఉక్కు పొదుపుగా వాడడం సాధ్యపడింది. ఫ్యాక్టరీలో వున్న 2 కార్ఖానాలలో ఎన్నో మరలు అవి యీయన సొంతంగా కనిపెట్టినవి.

పశ్చిమ రైల్వే రక్షణ పోలీసు శాఖకు చెందిన శ్రీ నిహాల్‌సింగ్ ఒక స్టేషను దగ్గరఅసిస్టెంటుస్టేషనుమాస్టరును పిస్తోలుతో బెదరగొట్టి ఒక దొంగరు. 240 తీసుకు పోతుండగా దొంగని తరిమి ఒక మైలు దూరంలో పట్టుకొన్నారు ఉత్తర రైల్వేలో బుకింగ్ క్లార్కు కీ॥ శే॥ శ్రీ ఠాకూర్ దాస్ వాలేచా ఆరుగురు దొంగలు పిస్తోళ్ళు, లాటీలతో వచ్చి ఖజానా పెట్టెతాళాలు యివ్వమని బెదిరించినా లొంగలేదు. పిస్తోలు తూటా ఆయన ప్రాణాల్ని బలిగొన్నది. ఉత్తర రైల్వేకి చెందిన శ్రీ లాభూ ఎవరో ఒకమనిషి రైలుపట

## టిబెట్ కాందిశీకులు: కొందరు నేపాల్‌లో ప్రవేశం

ఖాట్మాండూ, ఏప్రిల్ 18

టిబెట్ నుంచి కొద్ది మంది కాందిశీకులు నేపాల్‌లో ప్రవేశించినట్టు తెలుస్తున్నది: తమకే నేపాల్‌లో ఆశ్రయ ఇవ్వవలసినదిగా వారిలో ఎవరికీ గాని కోరటం జరగలేదు.


వెలువడింది! తప్పక చదవండి!!

డిటెక్టివ్ నవలలతో విసిగి యున్న పాఠక లోకానికి, గ్రంథాలయములకు మంచి అవకాశం

"పల్నాటి యుద్ధము"

చారిత్రాత్మక నవల: త్రివర్ణము చిత్రం

రచన: పడాల వెల: రు.2-00

: ప్రతులకు :

రత్నా పబ్లికేషన్స్

1/48, నారాయణ ముదలి వీధి, మద్రాసు-1

ప్రపంచములో ఎవరినీ పిచ్చివాళ్ళగా ఉండనివ్వను

చికిత్సకయ్యే ఖర్చు నెలకు రు. 75/-

మెంటల్ ఆయిల్ కు రు. 4

హకీమ్ మనోహర్ లాల్ మిశ్రా

నిజ్జు అనువత్రి, చాక్ మైదాన్ ఖాన్, షాహ్ మీవార్, హైదరాబాద్-వ.

ఆంధ్రప్రదేశ్ కు ఏజెంట్లు:- కిషాన్ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్: విజయవాడ-సికింద్రాబాద్.

పోయిన యవ్వనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును, యోగ్యతనుసంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు వైద్యశాస్త్రాన్నితో వెంటనే సంప్రదించండి డాక్టరు

గారు తమ 40 సంవత్సరాల అనుభవముతో, నిరాశ చెందిన వేలకొలది యౌవనులకు జీవించడానికి ఇవ్వను, ఉత్సాహాన్ని కలుగజేశారు ఈ సువర్ణావకాశంవల్ల లాభం పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగు చేశారు. సంప్రదింపులకు సమయాలు: ఉ. 8 గంటల నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్

బాంపల్లి చమన్, వాల్కర్ లాన్ రోడ్, హైదరాబాద్.

ధారాళంగా గాలి వచ్చే సౌకర్యవంతమైన గదులకు

సందర్శించండి

గార్డెన్ లాడ్జి

గార్డెన్ రెస్టారెంట్

సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్

వారి యాజమాన్యాన నిర్వహింపబడుతోంది

ఫోన్: రెస్టారెంట్: 6905 లాడ్జి: 74722

14వ దిగ్విజయ సంయుక్త వారం!

శివ జీ ప్రొడక్షన్స్ వారి

అమర్ దీప్

జమరుద్ మహల్ - హైదరాబాద్

ఆటల సమయాలు: 9-00, 6-15, 9-30

6వ వారం: విజయ, అనంత్ 2వ వారం: వాసు, మాన్-రాయచూర్

(TRUPIX) —జగత్ పిక్చర్స్ రిలీజ్—


# నక్షత్ర ఫలితాలు

## టి. యస్. పి. శాస్త్రి

ఏప్రిల్ 19 నుంచి ఏప్రిల్ 25 వరకు

ధరలు:- వెండి, బంగారాలు తేజి. ప్రత్తి, నూలు 20 తేజి, 21 నుంచి 28 వడుదుడుకుగా ఉండును. 24, 25 తేజి. నూనెలు, వేరుశెనగపప్పు 21 నుంచి తేజి, ధాన్యాలు అపరాలు మంది.

### మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈ వారంలో అనేక విషయాలు అనుభవం వల్ల తెలుసుకో గల్గుతారు. కొన్ని సందర్భాలలో సాహసం పెరుగుతుంది. కుటుంబంలో శుభ కార్యాలోచనలు ఒక నిర్ణయానికి వస్తాయి. వ్యవహార విషయాలలో మీ క్షేమం కోరిన అప్తుల సలహా పాటించండి. దానివల్ల మీ పురోభివృద్ధికి అనుకూలిస్తుంది. బంధువులలో అనారోగ్య వార్తలు వింటారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి. నౌకర్లలో మార్పులు వచ్చును. స్థిరాస్తివల్ల లాభిస్తుంది. కోర్టు కచ్చేరి పనులలో త్రిప్పట ఎక్కువ సంఘ వ్యవహారాలలో గౌరవం పొందుతారు. డబ్బు ఇబ్బందులుండవు అయితే ఇతరులతో ఇచ్చిపుచ్చుకోడాలు మంచిది కాదు. వృత్తి వ్యాపారాలు లోటు లేకుండా కలసి వస్తాయి. ఉద్యోగంలో విశ్రాంతి ఉండదు. 19, 20 బద్ధకం, పనులయందు అశ్రద్ధ, ఆటంకాలు, 21 నుంచి 24 కార్యజయం, అధికారుల దర్శనం, 25 అజీర్ణం, అశాంతి, ధననష్టం.

### వృషభం

(కృత్తిక 2, 3, 4; రోహిణి, మృగశిర 1, 2)

మీకు యోగకాలమే కాని శాంతి, సుఖం ఉండదు. ప్రతి అడుగుకు ఆటంకాలు వస్తూ ఉంటాయి. మీరు మనసులో నిజాన్ని దాచకుండా పైకి మాట్లాడడంవల్ల నిష్ఠూర్యాలు రావచ్చు మీకు రావలసిన డబ్బు సకాలానికి అందక పోవడంవల్ల ఇబ్బంది పడతారు. కుటుంబ వ్యవహారాలు చికాకు కల్గించును. కోర్టు వ్యవహారాలు అశాంతి కల్గించును. స్థిరాస్తివల్ల మీరు అనుకున్న లాభాలు కనపడవు. మీరు పెట్టుకున్న దూర ప్రయాణాలు సాగవు. ఆరోగ్య విషయంలో యీ వారం కూడా బాగుగా లేదు. బంధువుల అశుభ కార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో పడిన శ్రమకు తగిన ఫలితం పొందలేరు. ఉద్యోగంలో విసుగు వల్ల పెరుగుతుంది. 19 నుంచి 22 డబ్బు ఇబ్బందులు, వివాదాలు, మనోచాంచల్యం, ఆటంకాలు. 23, 24, 25 కార్య సాధన, పెద్దల సహాయం, ధనప్రాప్తి.

### మిథునం

(మృగశిర 3, 4; ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

కొద్ది కాలం క్రింద నిరాశతో పదులుకున్న వ్యవహారం తిరిగి కార్యరూపంలోకి రాగల అవకాశాలు తలయెత్తుతున్నవి. మీకు రావలసిన మనుష్యులు వస్తారు. మీరు తలయపడినంత డబ్బు చిక్కుకుంటుంది. స్త్రీ సంబంధమైన ఏర్పాట్లు పూర్తి అవుతాయి. మీరు ఎదురుచూస్తున్న అప్తులను కలుసుకుంటారు. మాతృవర్గ బంధువులలో అనారోగ్యం చేస్తుంది. పిల్లల శుభ సంతోష కార్యాలు ఒక నిర్ణయానికి వస్తాయి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ. పైగా అశాంతి పెరుగుతుంది. పరోపకారం మీరు ఎంత సహృదయంతో చేసినా మెప్పు పొందలేరు ఉష్ణాధిక్యం కలుగకుండా జాగ్రత్త పడండి. వృత్తి వ్యాపారాలలో జాగ్రత్తగా ఉండాలి ఉద్యోగంలో విశ్రాంతి ఉండదు. 19,20 శుభవార్తలు, సంతోషం, గౌరవం, సంతోషం, ధనప్రాప్తి, 21 నుంచి 24 కుటుంబ చికాకులు, డబ్బు ఖర్చు, అనారోగ్యం, 25 దైవభక్తి, పశ్చాత్తాపం.

### కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీకు ఈ వారంలో పరిధమైన లోటు ఉండదు. ప్రతి విషయంలోను లేనిపోని అనుమానాలతో సుఖం ఉండదు. మీ ఒక్క చేతి మీద కుటుంబ బాధ్యతలు నిర్వహించలేక విరక్తి చెందుతారు. రాబడికి మించిన ఖర్చులు అవుతాయి. పెద్దలను కలుసుకుంటారు. బంధువుల శుభకార్యాలలో పాల్గొంటారు. కుటుంబంలో అభిప్రాయ భేదాలు వచ్చును. మీ పలుకుబడి మర్యాదలకు లోటు ఉండదు. స్థిరాస్తివల్ల ఖర్చులు పెరుగును. కోర్టు కచ్చేరి పనులు అనుకూలించును. ప్రయాణాలలో కాలికి గాయాలు తగలకుండా చూచుకోండి. సంఘ వ్యవహారాలు ప్రోత్సాహంగా ఉండును. వృత్తి వ్యాపారాలలో సంతోషకరమైన మార్పులు వచ్చును. ఉద్యోగంలో గౌరవ హోదాలు పెరిగే అవకాశాలున్నవి 19,20 డబ్బు ఇబ్బందులు. బద్ధకం, 21, 22 దూరదేశపు వార్తలు, సంతోషం, ధనలాభం, 23,24,25 కలహాలు, ప్రయాణాలు. అసౌఖ్యం.

### సింహం

(మఘ, పుబ్బ. ఉత్తర 1)

మీరు తలపెట్టిన పనులు నిర్విఘ్నంగా నెరవేరుతాయి. మీరు మాటనేర్పరితనంతో దర్పంగా జరుపుకుంటారు. అయితే ప్రతికక్షులు మిమ్మల్ని విశ్రాంతిగా ఉండనివ్వరు. కుటుంబ వ్యవహారాలు తృప్తిగా ఉండవు. పిల్లల విషయంలో మీరు శ్రద్ధవహించాలి. లేకపోతే మీరు అనుకున్నదానికి వ్యతిరేకంగా జరుగుతుంది. బంధువర్గ శుభకార్యాలకు మీరు సహాయపడతారు. బాధపడుతుండే ఖర్చులకు ఇబ్బంది పడతారు. స్వేచ్ఛాలేమన్ వంటి లాభాలకు ప్రయత్నించకండి. స్థిరాస్తి లేనాదేనా క్రమకల్గించును. కోర్టు వ్యవహారాలు జయమే వేయించుకోండి. వృత్తి వ్యాపారాలు లాభకరంగా ఉండును ఉద్యోగంలో తృప్తి ఉంటుంది. 19,20 విందులు, సంఘ కార్యాలు, పెద్దల సహాయం, 21,22 దండుగ ఖర్చులు, కోపం, అనారోగ్యం, 23,24 శుభవార్తలు, సంతోషం, ధనప్రాప్తి, 25 అనుమానాలు, విరక్తి.

### కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

ఈ వారం వ్యవహార రంగంలో కొంత ఉత్సాహంగా ఉంటుంది డబ్బు విషయంలో అంత పోత్సాహంగా ఉండదు. మీ రమనుకున్న ప్రకారం డబ్బు సకాలానికి చేతికందదు. మీ ఇబ్బందులు ఇతరులకు అర్థం కాక మీ సహాయం కోరుతారు. అందువల్ల కొంత నష్టపడవలసి ఉంటుంది, పుణ్యకార్యాలు; దేవతాదర్శనం చేస్తారు. కొత్త వ్యవహారాలలో గౌరవం, పలుకుబడి పెరుగుతుంది. ఆరోగ్యం అప్పుడప్పుడు కలతనలతగా ఉంటుంది. స్థిరాస్తి చిక్కులు చాలావరకు తొలగిపోవును కోర్టు కచ్చేరి పనులు అనుకూలించును పెద్దల దర్శనం చేస్తారు సంతానం వల్ల అశాంతి కల్గుతుంది. గౌరవానికి లోటు రాదు. వృత్తి వ్యాపారాలు లోగడకంటే మెరుగుగా ఉండును ఉద్యోగం మార్పుగా జరిగిపోతుంది. 19,20 త్రిప్పట, ధననష్టం, పనికిమాలిన ఆలోచనలు, 21,22 కార్యజయం, అధికారుల దర్శనం 23 24 కుటుంబ చికాకులు, అశాంతి, 25 సంతోష వార్తలు, ధనప్రాప్తి.

### తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

మీరు దేనినీ అత్యంతేయకుండ పనులు జరుపుకుంటున్నా, కాలం మిమ్మల్ని ముందుకు నడవనివ్వదు డబ్బు ఖర్చు పెరుగుతుంది. పని మంచిలో ఒక ప్రక్క ఓపలో అపిచుకుంటూంటే అసూయాపరులు మరో ప్రక్క వృథా నిందలు వేయడానికి చూస్తారు ఇతరులకు అప్పులివ్వడం, సహాయం చేసే పనులు మానుకోండి. మీ మాట పలుకుబడి వృద్ధి అవుతుంది. దూరదేశం నుంచి శుభ వార్తలు వింటారు. ఉష్ణాధిక్యం వల్ల కంటికి అనారోగ్యం చేయవచ్చు. పైఅధికారులతో సమయోచితంగా గిడవడం అవసరం. నిత్యకృత్య వ్యవహారాలలో శ్రమ అధికం. వృత్తి వ్యాపారాలు మార్పు ప్రయత్నాలు చేస్తారు ఉద్యోగంలో శక్తికి మించిన పనులు చేస్తారు. 19,20 గౌరవస్తుల దర్శనం ధనప్రాప్తి, సంఘ కార్యాలు, 21,22 డబ్బు ఖర్చు, బద్ధకం, అశాంతి, 23,24 ప్రయాణాలు, కార్యసాధనం, ఉత్సాహం, 25 నౌకర్లతో సిష్మార్యాలు. విసుగుదల.

### వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో పనులు అనుకూలంగా జరగడం వల్ల సంతోషం, శక్తికి మించి శ్రమపడడం వల్ల కొంత అశాంతి కల్గుతుంది. మొత్తం మీద జీవితంలో ఒక అడుగు ముందుకు వేయడం జరుగుతుంది. కుటుంబంలో ఆరోగ్యం అంతగా బాగుండదు. బంధు మిత్రుల శుభ కార్యాలలో మీరు అధ్వర్యం వహిస్తారు. అప్పుకోసం అప్పుచేసైనా డబ్బు ఖర్చు చేస్తారు. ప్రయాణాలకు ఆటంకాలు వచ్చును. రాజకీయ వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకొని నిందలు తెచ్చుకుంటారు. దూర మందున్న ఆప్తుల యోగక్షేమాల విషయంలో ఆందోళన కల్గుతుంది. వృత్తి వ్యాపారాలు మీరు ప్రయత్నించినంత సుముఖత ఉండదు ఉద్యోగంలో విశ్రాంతి తక్కువ, 19 నుంచి 22 అధికారుల మెప్పు సంతోషం, కార్యజయం, 23,24 త్రిప్పట దండుగ ఖర్చులు. 25 శుభ వార్తలు, పరోపకారం.

### ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీరు పనులు పూర్తి చేసుకుని తెరపి పడదామని అనుకుంటే ఇతర పనులు వచ్చిపడటం వల్ల సుఖంగా ఉండడానికి వీలులేదు పదిమందిలో గౌరవానికి లోటుండదు. ఇతరులకుపకారంకోసం డబ్బులిచ్చి చేస్తారు. కుటుంబ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి. భ్రాతృవర్గం వల్ల చికాకులుకలుగవచ్చు బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువ. వచ్చేవారిని సంతృప్తిపరచడానికి మీ స్వప్రయోజనాలు అశ్రద్ధ చేస్తారు డబ్బుని గురించి కొంత ఆలోచన పెరుగుతుంది పిల్లల యోగక్షేమాలు తృప్తిగా ఉండును. స్థిరాస్తి వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి. వృత్తి వ్యాపారాలలో తీరిక ఉండదు. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగును 19,20 కుటుంబ చికాకులు విందులు, విసుగుదల, శ్రమ. 20 నుంచి 24 సంఘ గౌరవం, శుభవార్తలు. ప్రయాణాలు, విందులు 25 ధననష్టం, అనారోగ్యం, బద్ధకం.

### మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 శ్రవణం, ధనిష్ఠ 1, 2)

ఈ వారం చాలావరకు అనుకూలంగా ఉంటుంది. మిత్రవిరోధానికి ఎదురు చూడకుండా పనులయందు శ్రద్ధ వహిస్తారు, లోపాలు ఉన్నవిషయాలు తొలగిపోవును. కార్యజయం కల్గుతుంది. శత్రువులను లొంగదీయ కల్గుతారు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలించును. కుటుంబ ఖర్చులు పెరిగిపోవును, అప్పులతో అభిప్రాయ భేదాలు రావచ్చు. మీరు ఎదురుచూస్తున్న శుభవార్తలు వచ్చును. అధికారుల సాంగత్యం లభిస్తుంది కోర్టు వ్యవహారాలు అనుకూలించును. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును ఉద్యోగంలో మీ మాట విలువ పెరుగుతుంది. త్రిప్పట ఎక్కువ, 19 నుంచి 22 అజీర్ణం, అప్పులతో ఘర్షణ, డబ్బు ఖర్చు, వృథానిందలు, 23,24,25 ధనలాభం, గౌరవం, కార్యసాధన, ధర్మకార్యాలు.

### కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఈ వారంలో కొంతకాలంనుంచి మీ మనసులో ఆందోళన కల్గించే కార్యక్రమం అనుకూలపడే సూచనలు కన్పడుతుండడంవల్ల ధనలాభం చేకూరగల అవకాశాలు తెల్పుతుంది. మీతోపాటు మీ మిత్రులకు కూడా ఉపకారం జరుగుతుంది. ఆదాయం పెరుగుతుంది. సంతానంవల్ల చికాకు కల్గును. మీయందు అభిమానంకల వ్యక్తి మీకు తోడునీడగా ఉండి సహాయపడతాడు. నూతన పరిచయాలు చేస్తారు. స్థిరాస్తి అభివృద్ధికి కాలం అనుకూలంగా ఉంది. నిత్యకృత్య వ్యవహారాలలో గౌరవం పెరుగుతుంది. కుటుంబ ఖర్చులు చక్కదిద్దుకుంటారు. మీ అభిప్రాయాలు అనేక విధాల యోగదాయకంగా ఉన్నవి వృద్ధి అనేది ఉండదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును ఉద్యోగం అభివృద్ధిగా ఉంటుంది. 19, 20 ధనలాభం, ప్రేమకు కార్యాలు, వ్యాపారానుబంధమైన చర్చలు, 21 నుంచి 24 అనారోగ్యం, కలహాలు, ధననష్టం, 25 కార్యసాధన, సంతోషం.

### మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీ చిక్కులు పరిష్కారానికి వస్తాయనుకున్న సమయంలో అడ్డంకులువచ్చి అశాంతి కలుగుతుంది. చేతికి రమ్మనదనుకున్న డబ్బు సకాలానికి రాదు. బంధువులకు మీ శక్తిమేరచేత లేకుండా సహాయం చేస్తారు. కాని మెప్పు పొందలేరు. స్థిరాస్తి, యంత్రములు, వాహనముల మీద మొత్తంగా కొంత డబ్బు చేస్తారు ప్రయాణాలకు ఆటంకాలు వచ్చును. కోర్టు వ్యవహారాలు చికాకు కల్గించును. మీరు నమ్మి సహాయం చేస్తారనుకున్న మనుష్యుల సహాయం పొందలేరు. త్రిప్పట ఎక్కువగా ఉంటుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. వస్తువాహనాలు కొంటారు. ఆరోగ్యం బాగుండదు లౌకిక వ్యవహారాలలో నిదానంగా ప్రవర్తించడం మంచిది. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగిపోవును. ఉద్యోగంలో శ్రమ ఎక్కువగా ఉంటుంది. అధికారులను కలుసుకుంటారు. 19 నుంచి 22 కార్యజయం, శుభకార్యాలోచనలు, ధనలాభం, పెద్దల సాంగత్యం, 23, 24, 25 అశాంతి, వివాదాలు, ధన వస్తు నష్టం, అనారోగ్యం.

# వైజ్ఞానిక విశేషాలు

## అకాల వార్ధక్య నివారణకు కృషి

సోవియట్ దేశంలో వార్ధక్య కారణాలను గురించీ, వ్యాధి నివారణ గురించీ పరిశోధన జరిపే ఒక సంస్థ నెలకొల్పబడనున్నది. వార్ధక్యం సంక్రమించడానికి సంబంధించిన సమస్యలను గురించి పరిశోధించే శాస్త్ర విజ్ఞాన కేంద్రంగా వుంటుందది.

కొన్ని వ్యాధులు వచ్చిన తరవాత నూ. లేదా కొన్ని అవయవాల అస్వస్థతనుగాని శరీరానికి సంక్రమించే అకాల వార్ధక్యాన్ని నివారించేందుకు పద్ధతుల గురించి పరిశోధించడం యీ సంస్థ లక్ష్యం. అకాల వార్ధక్యానికి దారితీయగల జీవనపరిస్థితులూ, పని పరిస్థితులూ తదితర కారణాలను పరిశోధించడం కూడా చేస్తుందీ సంస్థ.

ప్రజల జీవన ప్రమాణాలను క్రమంగా పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్న సోవియట్ దేశంలో ప్రస్తుతానికే సగటు ఆయుర్దాయం 67 ఏళ్ళు అయితే యిదే పరిమితిగాదు. ఉదాహరణకు ఉక్రేయిన్‌లో 90 ఏళ్లకు మించిన వయసు గలవారు 11,000 మంది పైగా వున్నారు.

## వ్యవసాయానికి మెరుపుల సాయం

మెరుపు వ్యవసాయానికి ఉపయోగపడేటట్లు చేశారు సోవియట్ ఇంజనీర్లు. మెరపు మెరసి విద్యుత్తు ప్రవహించినప్పుడల్లా గాలిలో నత్రజని అమ్లజనితో కలసి 15 టన్నుల నైట్రోజన్ ఆక్సైడ్ వర్షంతో పాటు మట్టిలో ఇంకుతుందని శాస్త్రజ్ఞులకనుగొన్నారు. ఈ నైట్రోజన్ ఆక్సైడ్ చాలా మంచి ఎరువు. కాబట్టి మెరుపులను పొలాల్లోకి మళ్ళించడానికి ఒక కొత్త పద్ధతి కనుగొనబడింది. తపాను వచ్చినప్పుడు సన్నటి తీగెలకు తగిలించబడిన రబ్బరుగాలి గుమ్మటాలను (బెలూన్లు) పైకి వదులుతారు. అవి విద్యుద్విసర్జనాన్ని కలిగిస్తాయి. మెరుపులలోని విద్యుత్తు వాటి తీగెలకు తగిలి దానిద్వారా పొలంలోకి వస్తుంది. తరువాత తీగెలు కాలి పోతాయి.

## పుల్కోవోనక్షత్ర వేధశాలలో కొత్త రేడియో టెలిస్కోప్

పుల్కోవో ఖగోళ పరిశోధనాలయంలో ఒక కొత్తరకం రేడియో టెలిస్కోప్ రూపొందించబడింది. అర్ధచంద్రాకృతిలో వుండే ఒక బ్రహ్మాండమైన రిబ్బన్ వలె వుంటుందది. ఈ రిబ్బను విడివిడి తెరలతో కూడి వుంటుంది; వాటిని ఎటుకావాలంటే అటు తిప్పవచ్చును, ఆ విధంగా మొత్తం రిబ్బను ఆకాశపు వివిధ దిశల పైపులకు తిప్పవచ్చును. ఖగోళ పరిశోధనకు యిది అత్యంత ప్రయోజనకరం.

రోదసీ నుండి వెలువడే బలహీనమైన కిరణ ప్రసరణను కనిపెట్టడానికి శాస్త్రజ్ఞులు రేడియో వ్యాసరేఖ గల రేడియో టెలిస్కోప్‌ను నిర్మిస్తున్నారు కేంద్ర అద్దం 180 మీటర్ల వ్యాసరేఖతో కలిగి వుంటుంది.

## ప్రపంచం యేమూలకైనా కనబడగల టెలివిజన్

భూమినుండి 22,500 మైళ్ళ ఎత్తుకు కృత్రిమ ఉపగ్రహాన్ని పంపించి దానిద్వారా టెలివిజన్‌ను ప్రసారంచేసినట్లయితే ఆ కృత్రిమ ఉపగ్రహం ఒక్కటే 2,000 టెలివిజన్ ప్రసార కేంద్రాలపని చేయగలుగుతుందని సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్త ఎల్. దృజ్కిన్ తెలియజేశారు.

"సోవెత్స్కియా స్లోవ్" అన్న పత్రికలో వ్రాస్తూ ఆయన అటువంటి టెలివిజన్ ప్రసారంకోసం అవసరమయిన కృత్రిమ ఉపగ్రహం భూమి తనచుట్టూ తాను తిరుగుతున్న మార్గంలో భూమధ్యరేఖపైన కక్ష్యలో ప్రవేశపెట్టబడవలసి వుంటుందని అన్నారు ఇరవైనాలుగు గంటల కొక పర్యాయం భూమిచుట్టూ తిరగగల ఆకృత్రిమ ఉపగ్రహం భూమధ్యరేఖమీద ఒకచోట "స్థిరంగానే" ఉన్నట్లు అగుపడుతూ ఉంటుంది భూమండలంమీది ఒక టెలివిజన్ కేంద్రం పంపే కార్యక్రమాలను అది స్వీకరించి, విస్తరింపజేసి భూమిమీది ఏ ప్రాంతానికైనా ప్రసారం చేయగలుగుతుంది.

"సెమికండక్టర్ల"తో యేర్పాటుచేయబడగల యీ కృత్రిమ ఉపగ్రహంలోని యంత్రపరికరాలు ఒక సంవత్సరం వరకు నిరాఘాటంగా పనిచేయగలుగుతాయి "సోలార్ బ్యాటరీ"ల సహాయంతో అది పనిచేస్తుంది.

ఈ కృత్రిమ ఉపగ్రహం ప్రసారంచేసే కార్యక్రమాలు పశ్చిమార్ధగోళంలో కూడా కనబడేటట్లు చేయాలంటే భూమధ్యరేఖ మీద మరి రెండు కృత్రిమ ఉపగ్రహాలను ప్రవేశ పెట్టవలసి ఉంటుంది. అవి మొదటి కృత్రిమ ఉపగ్రహం నుండి కార్యక్రమాలను గ్రహించి ప్రసారం చేస్తాయి. ఈ విధంగా ఒకేతడవ ప్రపంచం అన్ని ప్రాంతాలకు టెలివిజన్‌ను ప్రసారం చేయడం సాధ్యమవుతుందని విజ్ఞాన శాస్త్రవేత్త ఎల్. దృజ్కిన్ తెలియజేశారు

## రేడియో ధార్మిక ఎరువులు

రేడియో ధార్మిక వస్తువులను పత్తికి పొలాలకు యెరువుగా ఉపయోగించడానికి గత సంవత్సరం ఉజ్బెక్ రిపబ్లిక్‌కు చెందిన ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో విస్తృతమైన పరిశోధనలను జరిపారు జూన్ మాసంలో యాభై హెక్టార్ల ఒక ప్రయోగ క్షేత్రంలో ప్రతి ఒక్క హెక్టారుకు సూపర్ ఫాస్ఫేట్లతోపాటు నేరు మొదలుకొని పదివరకు కిలోగ్రాముల రేడియో ధార్మిక వస్తువులను గనులనుండి కడిపి ఉపయోగించారు.

దాని ఫలితంగా విత్తనాలు త్వరగా మొలకెత్తి తొందరగా పెరిగాయి ఒక్కొక్క హెక్టార్‌కు మూడు టన్నుల పత్తి, అనగా 80-85 శాతం యెక్కువగా ఉత్పత్తి అయింది.

ఈ సంవత్సరం ఉజ్బెక్, తజిక్, తుర్కోమినియన్ గణతంత్రాలలోని యితర క్షేత్రాలలో గూడా ఇటువంటి ప్రయోగాలు జరుపబడుతాయి.

## నక్షత్రాల ఛాయా చిత్రాలు

పుల్కోవో కేంద్ర ఖగోళ పరిశోధనాలయంవారు 26 అంగుళాల రిఫ్రాక్టరుతో జరిపిన పరిశోధనల ఫలితాలు ఇప్పుడు పరిశీలింపబడుతున్నాయి 16 మాసాల క్రితం పుల్కోవోలో స్థాపించబడిన యీ యంత్రం సహాయంతో నక్షత్రాలు, గ్రహాలయొక్క 250 ఛాయాచిత్రాలు తీయబడ్డాయి. ఈ యంత్రం సహాయంతో తీయబడిన చంద్ర మండలపు కొలతలు ఆసక్తిదాయకమైన అనేక విషయాలను వెల్లడిస్తున్నాయి.

ఈ ఛాయా చిత్రాలద్వారా తెలిసిన విషయాలు ఇప్పుడు పుల్కోవో పరిశోధనాలయంలో సమగ్రంగా పరిశీలింపబడుతున్నాయి.

నక్షత్రాలను, గ్రహాల పరిశీలనా పనిలో ఫోటో ఎలక్ట్రిక్ స్వయంచలనక పద్ధతులను ప్రవేశ పెట్టడానికి గూడా యేర్పాట్లు జరుగుతున్నాయి

# రేడియో

సోమవారం, ఏప్రిల్ 20, 1959

## హైదరాబాద్ (ఎ)

405. 4 మీ [740 కిలోసైకిళ్ళు]

ఉ॥ 6-30 సుప్రభాత్ (గ్రా.కి.) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 మధుసూధన్ భావే 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందుస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 పేరి సుబ్బారావు వయోలిన్ 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 మధుసూధన్ భావే 1-50 తెలుగులో వార్తలు 2-00 క్లారినెట్: నీలయ విద్వాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-01 ప్రాంతీయ వార్తలు 6-15 హిందీలో కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 రూపకము (ఉర్దూ) 7-30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడనుండి రిలే) 7-45 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ (విజయవాడనుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఒకతల్లి పిల్లలు: నాటిక (మద్రాస్ నుండి రిలే) 10-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

## బి

42.02 మీ (7140 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-40 హైదరాబాద్ ఎ వలె 6-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసైకిళ్ళు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 లలిత సంగీత్ (గ్రా. కి.) 2-20 వేణువు: నీలయ విద్వాంసుడు 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.14 మీ (4988 కిలోసైకిళ్ళు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, అదిగో భద్రాద్రి: రూపకము 7-30 హైదరాబాదు ఎ వలె 9-15 లలిత్ సంగీత్: ఎ. మురళీధరరావు 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## విజయవాడ

357.1 మీ [840 కిలోసైకిళ్ళు]

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్య సంగీతము 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 మధుసూధన్ భావే (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 టి.ఎస్. రాజరత్నం పిల్లలు: నాదస్వరం (గ్రా.కి.) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 భక్తి గీతావళి (గ్రా.కి.) ఎమ్.ఎల్. వసంతకుమారి 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార

[మిగతా 4వ పేజీలో]

లోకి టెలివిజన్‌ను ప్రసారం చేయడం సాధ్యమవుతుందని విజ్ఞాన శాస్త్రవేత్త ఎల్. దృజ్కిన్ తెలియజేశారు


నేడే చూడండి! నేడే చూడండి!!

మనోహర నృత్యాలతో నిండిన ప్రణయ హాస్యరస చిత్రం

క్లాసిక్ పిక్చర్స్ వారి

నాచ్ ఘర్

(డాన్సులు గేవాకలర్ లో)

NAACH GHAR

నటీనటులు: అశోక్‌కుమార్, శుభాఖోటే, గోపీకృష్ణ, ధూమల్, కమలాలక్ష్మణ్, హెలెన్

| దర్శకత్వం | సంగీతం | పాటలు |
|---|---|---|
| ఆర్.ఎన్. తారా | ఎస్. దత్తా | సాహిర్ |

| అశోక్ | మనోహర్ |
|---|---|
| హైదరాబాద్ | సికిందరాబాద్ |

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(TRUPIX) —జ్యోతి రిలీజ్—

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

ఎ. వి. ఎమ్. వారి

బాప్ బేటా

అశోక్‌కుమార్, శ్యామా

| ప్రభాత్ | | అలంకార్ |
|---|---|---|
| హైదరాబాద్ | ఆటల సమయాలు: 3, 6-15, 9-30 | సికిందరాబాద్ |

(Trupix) —కర్ణాటక రిలీజ్—

విజయవంతమైన 4 వ సంయుక్తవారం!

మానవత్వానికి మించిన మతం లేదు... కులాలు జాతి, మతం అనే వ్యత్యాసాలులేవని నిరూపించే చిత్రం....

శారదా వారి

జయభేరి

నాగేశ్వరరావు, అంజలి, రాజసులోచన, గుమ్మడి, రేలంగి, శాంతకుమారి, రంగారావు, రమణారెడ్డి, నాగయ్య, ముక్కామల, సూర్యకాంతం

| దర్శకత్వం | సంగీతం | న

## పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

[2వ పేజీ తరువాయి]

మంత్రి సమాధానమన్నారు.

### షెడ్యూల్డు తరగతుల జాబితాల సవరణ

షెడ్యూల్డు తరగతుల, షెడ్యూల్డు కులాల జాబితాల సవరణకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల వద్దనుంచి, అయిదు కేంద్ర పాలిత ప్రాంతాల వద్దనుంచీ ప్రతిపాదనలు అందాయని దేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి వయలెట్ ఆల్వా ఏప్రిల్ 16వ తేదీన లోక్‌సభలో శ్రీ డి.సి. శర్మ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు.

అవి యీ రాష్ట్రాలు:- అస్సాం, బీహార్, బొంబాయి మద్రాసు, ఒరిస్సా, పంజాబు, ఆంధ్రప్రదేశ్ (షెడ్యూల్డు తరగతుల జాబితా మాత్రమే) హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, అండమాన్ దీవులు, మినికాయ్, అమీన్ దీవులు, మణిపూర్, త్రిపురా.

అన్ని రాష్ట్రాల వద్దనుంచీ, కేంద్ర పాలిత ప్రాంతాల వద్దనుంచీ ప్రతిపాదనలు రాగానే ఆ జాబితాలకు సంబంధించిన ఉత్తరువును సవరించేందుకు అవసరమైన బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని కూడా ఆమె తన సమాధానంలో వివరించారు.

### భారతదేశంలో డీసెల్ రైలు ఇంజన్లు వాడకం

భారత రైల్వేలో ప్రస్తుతం 185 బ్రాడ్ గేజ్, 26 మీటర్ గేజ్, 8 నేరోగేజ్ రైలు ఇంజన్లు తిరుగుతున్నాయని రైల్వే శాఖ ఉప మంత్రి శ్రీ ఎస్. బి. రామస్వామి ఏప్రిల్ 15వ తేదీన లోక్‌సభలో శ్రీ రామకృష్ణ గుప్తా అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు.

11 బ్రాడ్ గేజ్ డీసెల్ ఇంజన్లు రానున్నాయనీ, వాటిని తూర్పు రైల్వేకూ, అగ్నేయ రైల్వే ఉక్కుగని ప్రాంతాలకూ పంపుతారనీ, ఏడు బ్రాడ్‌గేజ్ మంటర్ల (ఆర్థిక శక్తి 650) గల పంపవలసిందని జర్మనీలో మార్కంపెనికి యీ ఏడాది మార్చి 11వ తేదీన ఆర్డరివ్వడం జరిగిందని కూడా ఉప మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు.

### రైలు స్టేషన్లకు విద్యుద్దీప సౌకర్యం

ద్వితీయ ప్రణాళికా కాలంలో 980 రైలుస్టేషన్లకు విద్యుద్దీప సౌకర్యం కల్పించాలని తలపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వాల గ్రామ విద్యుచ్ఛక్తీకరణ పథకాలక్రింద విద్యుత్ సౌకర్యం లభించే స్టేషన్ల సంఖ్య కూడా పై సంఖ్యలో చేరుతున్నది.

ఏప్రిల్ 15వ తేదీన లోక్‌సభలో శ్రీ సుబోధ్ హన్సా, శ్రీ ఎన్. సి. సామంతా, శ్రీ ఆర్. సి. మాఝీలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రైల్వే శాఖ ఉప మంత్రి, శ్రీ ఎస్. బి. రామస్వామి పై విషయం తెలియజేశారు.

### వనస్పతి ఉత్పత్తి

1947, 1958 సంవత్సరాలలో వనస్పతి ఉత్పత్తి క్రమంగా 95,111 టన్నులు, 2,95,154 టన్నులని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి ఏప్రిల్ 15వ తేదీన లోక్‌సభలో శ్రీ అన్సర్ అడిగిన ప్రశ్నకు లిఖితంగా సమాధానం చెప్పారు.

రాష్ట్రాలవారీగా వనస్పతి వాడకం వివరాలు తెలియవు. కాని, మొత్తం మీద ఆ ఫ్యాక్టరీలు వివిధ రాష్ట్రాలకు 1947 లో 90,457 టన్నులూ, 1958లో 2,89,331 టన్నులూ చొప్పున వనస్పతి అందచేశాయి.

1947 లో 20 టన్నుల వనస్పతి ఎగుమతి కాగా, 1958లో 2958టన్నుల వనస్పతి ఎగుమతి అయింది అనికూడా మంత్రి తన సమాధానంలో తెలియజేశారు.

## బదరికాశ్రమంలో మంచుకొండ ప్రమాదం

### రామానుజ కూటానికి నష్టం సంభవించలేదు

హైదరాబాదు, ఏప్రిల్ 18

ఈమధ్య బదరికాశ్రమంలో మంచుకొండ బద్దలై అక్కడఉన్న భవనాలు వగైరా కొన్నిటికి నష్టం సంభవించినదనే వార్తకు ఆందోళన చెందే చాలామంది దాతలు, భక్తులు వ్రాసిన లేఖకు సమాధానంగా హైదరాబాదులో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ జీయర్ స్వామి వారు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు "శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సమితి: వారికే సూత్రంగా నిర్మించబడిన శ్రీరామానుజకూటం - ధర్మశాల - సత్సంగ సదనం ఇత్యాదులకు మంచుకొండ విపత్తువల్ల ఎటువంటి నష్టంగాని సంభవించలేదని బదరీ కార్యాలయం నుంచి తెలియవచ్చినది. ఈ విషయంలో ఎవరికీ ఆందోళన అవసరం లేదు.

### అఖిల భారత శ్రీవైష్ణవ మహాసభలు

హైదరాబాదులోని శ్రీవైష్ణవ సంఘమువారు ఏప్రిల్ 26 నుంచి ఏప్రిల్ 29 వరకు శ్రీ విశిష్టాద్వైత విచారక సంఘాధ్యక్షులగు శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి అధ్యక్షతన శ్రీవైష్ణవ మహాసభలను జరుపుటకు నిశ్చయించినారు ఈ సభలకు అన్ని ప్రాంతములనుండి సుప్రసిద్ధ పండిత పుంగవులను ఆహ్వానించుచున్నారు.

ఈ సభలలో వేదము, ద్రావిడ ప్రబంధము, భగవద్గీత, విష్ణుసహస్రనామము, ఆళవందార్ స్తోత్రము, యతిరాజ వింశతి, శ్రీ రఘువీర గద్యము, ఇవి పరీక్షలు జరుపబడి, బహుమతులు ఇవ్వబడును. ఇందులో పాల్గొనదలచినవారు ముందుగా కార్యదర్శికి తెలుపవలయును.

కార్యక్రమము:

ప్రతిరోజు ఉదయము 6-30 నుండి 7 గంటలవరకు తీర్థ ప్రసాదగోష్ఠి, 7 నుండి 8 వరకు తిరువీధి ఉత్సవము 8 నుండి 11 గంటలవరకు పండితోపన్యాసములు. సాయంకాలము 4 నుండి 5 వరకు స్త్రీలకు ప్రత్యేక లక్ష్మీపూజా కార్యక్రమము, 5 నుండి 8 వరకు పండితోపన్యాసములు జరుపబడును.

## దలైలామాకు పౌర సన్మానం

[1వ పేజీ తరువాయి]

లామా సపరివారంగా రైల్వే స్టేషనుకు రైల్లోరి వెళ్లారు. దలైలామా కోసం ఏర్పాటు చేయబడిన ప్రత్యేక రైలు సరిగా మధ్యాహ్నం 1-30 గంటలకు బయల్దేరినది. రైల్వే స్టేషన్ వద్ద వేలాదిప్రజలు దలైలామాకు వీడ్కోలు ఇచ్చారు,

దలైలామా రేపు సిలిగురి చేరుకొంటారు. అక్కడ ఆయన ఒక గంటసేపు లగుతారు స్థానిక ప్రజల పక్షాన ఆయనకు సన్మానం జరపబడుతుంది ముస్సోరీవెడుతూ ఆయన వారణాసిలో కూడా ఆగుతారు.

### ఫుట్‌హిల్స్ వద్దస్వాగతం

దలైలామా కాషాయి వస్త్రాలు ధరించారు. మెడచుట్టూ ముదురు పసుపు పచ్చని శాలువా చుట్టుకొన్నారు

దలైలామా "లాండ్‌రోవర్"లో షిలాంగ్ నుంచి ఫుట్‌హిల్స్ వరకు వచ్చారు. ఆయన ప్రయాణించిన "లాండ్‌రోవర్" పై భారత, టిబెట్ జాతీయ పతాకాలు ఎగుర వేయబడినవి.

మరొక జీపులో ఆయన తల్లి గ్యాయుమ్‌చెమో, ఆయనసోదరి సెమో కెషో ఉన్నారు. మూడవ జీపులో దలైలామా చిన్నతమ్ముడు (14 సంవత్సరాలు) ఉన్నారు.

దలైలామా ప్రయాణించిన జీపులోనే విదేశాంగవ్యవహారాలశాఖ అధికారి శ్రీ పి. ఎన్. మీనన్, కామెంగ్ డివిజన్ రాజకీయ అధికారి కెప్టెన్ హర్మాందర్ సింగ్ కూడా వచ్చారు దలైలామా ఏదోఆలోచనా నిమగ్నులై ఉన్నట్టు కనిపించారు.

ఫుట్‌హిల్స్‌వద్ద అధికారులు, పత్రికా విలేఖరులు, అధికారుల కుటుంబ సభ్యులు ఇచ్చిన స్వాగతాన్ని ఆయన చిరునవ్వుతో స్వీకరించారు. అయితే చిరునవ్వువెనుక ఏదో నిగూఢమైన విషాదం గోచరించినది. దక్షిణహస్తమెత్తి ఆయన తనకు స్వాగత మిచ్చినవారిని ఆశీర్వదించారు.

ఫుట్‌హిల్స్‌వద్దకు 50 మంది విలేఖరులువచ్చారు. వీరిలో టెలివిజన్ కెమెరామెన్‌లు, ఫొటోగ్రాఫర్లు కూడా ఉన్నారు.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road Hyderabad, Editor; K.S. Subrahmanyam

## దలైలామా ప్రకటన

[1వ పేజీ తరువాయి]

దిగారు. తిరుగుప్రయాణం చేయనారంభించారు దలైలామా. అతని ప్రభుత్వం పైన పేర్కొన్న బదిన 17 సూత్రాల ఒడంబడికకు కట్టుబడి ఉండాలని ఎంతగానో ప్రయత్నించారు. కాని చైనా ప్రభుత్వం తన అనవసర జోక్యానికి మాత్రం స్వస్తి పలకలేదు. 195వసంవత్సరంచివరిభాగం లో ఒక రాష్ట్రంలో ఒకపోరాటంబయలుదేరింది. అది 1956లో త్రీవరూపాన్ని ధరించింది. అది కారణంగాచూపించి, చైనా సైనికదళాలు బౌద్ధవిహారాలనెన్నింటినో ధ్వంసం చేసేశారు. లామాలెందరినో చంపారు. బౌద్ధభిక్షువులు, టిబెటన్ అధికారులు చాలామంది నిర్బంధింపబడి చైనాలోని రహదార్ల నిర్మాణంలో కూలీలుగా నియోగింపబడ్డారు. అది అంతటితో ఆగలేదు. టిబెటన్లమత విషయక వ్యవహారాలలో చైనావారి జోక్యం చెప్పరానంతగా పెరిగిపోయింది

### ఇటీవలి సంఘటనలు

దాంతో చైనాప్రభుత్వానికి, టిబెటన్‌లకుమధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు కలిగినాయి. అంతవరకు పాటుగా ఉంటూ ఉన్న ద్వేషం ఆ తరువాత బహిరంగంగానే ప్రకటింపబడుతూ వచ్చింది. అది 1959 ఫిబ్రవరి ప్రారంభంలో జరిగిన విషయం.

చైనా రాజధానిలో జరిగే ఒక వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరుకావటానికి దలైలామా ఒక నెలరోజులక్రితం అంగీకరించారు. కాని ఆప్రయాణం అమాంతంగా మార్చి 10 వ తేదీకి మార్చబడ్డది అలా అనుకోకుండా జరిగినమార్పు లాసా ప్రజలలో అనుమానాన్ని కలిగించింది. ఆయనకు అక్కడ ఏదైనా ఉపాయం సంభవించవచ్చునన్న సంకోచం వారికి కలిగింది. అందుకనే సుమారు 10 వేల మంది ఆయన వేసవి విశ్రాంతి భవనానికి వెళ్ళి ఆ ప్రదర్శనలకు ఆయనను వెళ్ళ వద్దని ప్రార్థేయ పడ్డారు ప్రార్థేయపడటమే కాదు ఆయన వెళ్ళకుండా అడ్డు పడటం కూడా జరిగింది.

### చైనాపరిపాలనకు తీవ్ర వ్యతిరేకత

అది అయిన వెంటనే దలైలామా తక్షణార్థం ప్రజలక్షేమానికు తామై ఒక అంగరక్షక దళాన్ని ఏర్పాటు చేయటానికి నిర్ణయించుకున్నారు. టిబెట్‌లో చైనావారి పరిపాలనను వ్యతిరేకిస్తూ వేలాది ప్రజలు లాసాలోని వీధులవెంట ప్రదర్శనలు జరిపారు. అది జరిగిన రెండు రోజులకు కొన్ని వేల మంది మహిళలు చైనా ప్రభుత్వాధికారాన్ని ధిక్కరిస్తూ వీధుల వెంట ఊరేగారు, ప్రదర్శనలు జరిపారు. పరిస్థితి అలా ఉన్నప్పటికి దలైలామా, ఆయన ప్రభుత్వం చైనీయులతో తమకు ఉన్న స్నేహ సంబంధాలను తెగత్రెంచుకోలేదు. టిబెట్ ప్రజలలోని ఆందోళనను అంతరింపచేయటానికి, టిబెట్‌లో శాంతిని సంస్థాపించటానికి వారు చైనా ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు.

### దలైలామా భవనంపై ఫిరంగిగుండ్లు

ఒక ప్రక్క సంప్రదింపులు, కాయజాలాలు జరుగుతూ ఉండగానే టిబెట్‌లోని చైనా ఆయుధాగారాలను రక్షించటానికి, బలపరచటానికి అదనపు చైనా దళాలు లాసాలో ప్రవేశించసాగినాయి. మార్చి 17వ తేదీన రెండు, మూడు మరపిరంగిగుండ్లు దలైలామా ఉన్న వేసవి విశ్రాంతి భవనం వైపు ప్రయోగింపబడినాయి. కాని అదృష్టవశాత్తు అవి ఆ పరిసరాల్లో ఉన్న ఒక తటాకంలో పడిపోవటం జరిగింది.

పై సంఘటన జరిగిన తరువాత ప్రజలకు దలైలామా ప్రాణంపట్ల భీతి అధికమైనది. ఆ పరిస్థితిలో దలైలామా, ఆయన కుంటుబీకులు, సహచరులు, ఉన్నతోద్యోగులు లాసాను వదిలి బయటపడటం తప్పనిసరి అయింది.

భారత దేశానికి రావటానికి తనను ఎవరూ నిర్బంధించలేదని, తనకుతానై కోరిరావటంజరిగిందని ఈ సందర్భంలో దలైలామా స్పష్టీకరిస్తున్నారు.

### ప్రజల రక్షణక్రింద పలాయనం

నిజంగా దలైలామా ప్రయాణం చేసిన మార్గం అతిదుర్గమమైనది. ఆ దుర్గాన ప్రయాణం చేయటం ఎంతో అపాయకరం కూడాను. ఆయన అనుచరులు ఆయనపట్ల చూపిన అభిమానం వల్ల, ప్రదర్శించిన విశ్వాసంవల్ల మాత్రమే ఆయనసురక్షితంగామ్యాన్ని దేరుకోగలిగారు. లాసానుంచి బయలుదేరిన దలైలామా, వారి సహచరులు "త్సెచు", "స్యాంగ్‌పో" నదులు దాటి లోకా ప్రాంతంగుండా, యార్లుంగ్ లోయను అధిగమించి "సోనద్‌జోంగ్" మీదుగా చుహోంగ్‌ము సమీపంలో ఉన్న రాంజీమానే వద్ద భారత సరిహద్దును సమీపించగలిగారు

1959 మార్చి 29వ తేదీన దలైలామా ఇద్దరు దూతలను భారత ప్రభుత్వాధికారులవద్దకు పంపటంజరిగింది. ఇండో-టిబెటన్ సరిహద్దును దాటి తాను భారత భూభాగంలో ప్రవేశించటానికి అనుమతించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరటానికి, భారత దేశంలో ఆశ్రయాన్ని పొందటానికి దలైలామా నిర్ణయించుకోవటం వల్లనే ఆ పని జరిగింది. దలైలామా వాంఛించిన ప్రకారం భారత ప్రజలు, ప్రభుత్వం ఆయనకు, ఆయన అనుచర వర్గానికి అనుమతిని ప్రసాదించారు. ఆ విధమైన అనుమతిని అనతి కాలంలోనే ప్రసాదించినందుకు, హృదయపూర్వకంగా స్వాగతమిచ్చినందుకు, ఆశ్రయ భిక్ష పెట్టినందుకు భారతీయులకు, భారత ప్రభుత్వానికి దలైలామా తమ కృతజ్ఞతను తెలుపుకుంటున్నారు.

భారతదేశానికి, టిబెట్‌కు మధ్య సుమారు వేయి సంవత్సరాలుగా మత, వైజ్ఞానిక, వాణిజ్య సంబంధాలు ఉన్నవి. టిబెటన్లు భారతదేశాన్ని తమకు జ్ఞాన భిక్ష పెట్టిన దేశంగా భావిస్తారు. బుద్ధ భగవానునికి జన్మస్థలమైన భారతదేశం పట్ల టిబెటన్లకు అంతులేని అభిమాన గౌరవాలు ఉన్నవి. తాము సురక్షితంగా భారతదేశంలో ప్రవేశించిన వెంటనే ప్రధాని నెహ్రూ, ఆయన సహచరులు అందచేసిన శుభాశాంతులు దలైలామా హృదయాన్ని ద్రవింప చేసినాయి. పై శుభాశాంతులకు దలైలామా ఇంతకు పూర్వమే సమాధానాలు కూడా పంపారు.

దలైలామా భింజమానేవద్ద భారత భూభాగంలో అడుగుపెట్టినది మొదలు ఆయనపట్ల కడుమెగా సరిహద్దు ప్రాంత ప్రజలు చూపుతూవచ్చిన ప్రేమాభిమానాలకు అంతుకనిపించలేదు అక్కడి భారత ప్రభుత్వాధికారులు ఆయనపట్ల ప్రదర్శించిన అభిమానానికి, ఆయన సుఖవదంగా నివసించటానికి గాను వారుచేసిన ఏర్పాట్లకుదలైలామా అమితంగా ఆనందిస్తున్నారు. ఆ ప్రాంతాలలోకూడా భారత ప్రభుత్వం ఎంత చక్కగా పరిపాలన సాగిస్తున్నది వారు గ్రహించి ముగ్ధులై పోయినారు.

దలైలామా ప్రస్తుతం ముస్సోరికి ప్రయాణమై వెడుతున్నారు. అక్కడికి వారు కొద్ది రోజులలో చేరుకోగలరని భావింపబడుతున్నది.

దలైలామాగాను, టిబెట్‌లోని బౌద్ధ మతావలంబుల గురువుగాను, దలైలామా ఇటీవల టిబెట్‌లో జరిగిన సంఘటనలపట్ల అమితంగా విచారాన్ని ప్రకటిస్తున్నారు. ఇప్పటితో చైనా అక్కడ రక్తపాతం ఆగిపోతే బాగుండుదని ఆశిస్తున్నారు. టిబెట్ ప్రజలు వారి మతం, విశ్వాసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అవిచ్ఛిన్నంగా అభివృద్ధి చెందాలని వారు మనసారా కోరుకున్నారు.

తాము భారతదేశం చేరటానికి వడిపాట్లుపట్ల సానుభూతిని సురక్షితంగా దేరుకోగలిగినందుకు సంతోషాన్ని వెల్లడిస్తూ భారత దేశంలోను, విదేశాలలోను ఉన్నతమ శ్రేయోభిలాషులు, స్నేహితులు, అనుచరులు పంపిన సందేశాలకు దలైలామా తిరిగి తమ హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

## ఆకాశవాణి

(8 వ పేజీ తరువాయి)

సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము అదిగో భద్రాది: రూపకము 7-30 విశ్వవిద్యాలయాలకు 7-45 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 నా జీవితకాలంలో, శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ: ప్రసంగము 9-30 ఒక పల్లె పిల్లలు: నాటిక (మద్రాసు నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## స్థానిక వ్యాపారస్థుని మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 18

హైదరాబాద్ టీనా నీలగిరి టీ ఎంపోరియమ్ భాగస్వాములలో ఒకరైన శ్రీదుర్ వయీజ్ అబ్దుల్ వహీద్ నిన్న శుక్రవారం ఉదయం స్వల్ప అస్వస్థత అనంతరం హఠాత్తుగా మరణించారు. ఆయన వయస్సు 44. శ్రీ వహీద్ ప్రముఖ వ్యాపారస్తుడు. స్థానిక వాణిజ్య వర్గాలలో మంచి పలుకుబడి ఉన్నవాడు.




ఉషా కుట్టు మిషను

నగదు లేక వాయిదా పద్ధతులపై కొనండి

తయారు చేయువారు: హైదరాబాద్ ఇంజనీరింగ్ వర్క్స్, లిమిటెడ్-కలకత్తా

ఇండియాలో సోల్ అమ్మకపు ఏజంట్లు:

మెసర్స్: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రయివేట్ లిమిటెడ్

-డిస్ట్రిబ్యూటర్లు:-

నథూలాల్ జీ

గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్, ఫోన్: 85118 | రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 6415 | మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్

రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ వద్ద గల ఉషా సీవింగ్ కేంద్రములలో (మహిళలకు మాత్రమే) అల్లిక, కత్తిరింపు కుట్టుట నేర్పబడును

డీలర్లు: వరంగల్, భద్రాచలం, ఖమ్మంమెట్టు, కరీంనగర్, జగిత్యాల్, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట, నాగర్‌కర్నూల్, నిజామాబాద్, ఆర్మూర్, ఆదిలాబాద్, నిర్మల్, కిర్బూర్-కాగజ్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, దేవరకొండ, భువనగిరి, జనగామ్, సూర్యాపేట, మెదక్, సిద్ధిపేట, జోగిపేట, హైదరాబాద్‌నందు; దివాన్ దేవిడి, సుల్తాన్‌బజార్. (A.A)

5వ దిగ్విజయ సంయుక్త వారం!

దీప్ అండ్ ప్రదీప్ వారి

ఏక్ షోలా

హాలాస్వామి, ప్రదీప్‌కుమార్, నజీర్ హుసేన్, ధూమల్, బేబీనాజ్, శుభాఖోటే, ఎస్. కె. ప్రేమ్

రాయల్ టాకీస్-హైదరాబాద్

ఆటల సమయాలు: 3-30 6-30, 9-30

(Trupix) -శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

రిపబ్లిక్ ప్రొడక్షన్స్ వారి

పెళ్లిసందడి

నాగేశ్వరరావు, అంజలి, సరోజ, చలం, సి.ఎస్.ఆర్, గుమ్మడి, రమణారెడ్డి, ఎస్ బాలసరస్వతి

సాగర్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

అశోక్ నిజామాబాద్ | మార్కండేయ వరంగల్

(Trupix) -చమ్రియా రిలీజ్-

నేడే చూడండి! నేడే చూడండి!!

చలన చిత్ర నిర్మాణంలో కనీవినీ ఎరుగని సంచలనాన్ని రేగిస్తున్న మహత్తర చిత్రం

ఏ. ఆర్. కార్దార్ సమర్పించు

దోఫూల్

(ప్రపంచమంతటా పేరుగాంచిన "హెయిదీ" ఆధారంగా నిర్మించిన చిత్రం)

తారాగణం: మాస్టర్ రోమి, బేబీనాజ్, విజయచౌదరి, బిపిన్‌గుప్త, ప్రతిమాదేవి, జీవన్, ఉల్లాస్, అమీర్ బానూ, ఎస్. ఎన్. బెనర్జీ, నీలం

సంగీతం: వసంతదేశాయి

దర్శకత్వం: ఏ. ఆర్. కార్దార్

లిబర్టీ-హైదరాబాద్

(TRUPIX) ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30 -శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

శుక్రవారం 24-4-59 న ప్యాలెస్‌లో మధ్యాహ్నం 2-30 కు విడుదల!

మీరు ఇంతకాలం నుంచి ఏ చిత్రం కోసం ఎదురు తెన్నులు చూస్తున్నారో ఆ చిత్రం శరవేగంతో వస్తోంది...

40 కోట్లమంది భారత ప్రజానీకానికి ఒక ప్రత్యేక సందేశాన్నందించే ఈ చిత్రాన్ని మీరెప్పటికీ మరువజాలరు

కె. అమర్‌నాథ్ సమర్పించు

కల్ హమారా హై

(రేపు మనది)

నటీనటులు: మధుబాల, భారత్ భూషణ్, జయంత్

ఛాయాగ్రహణం: పి. ఎస్. గంగూలి | సంగీతం: చిత్రగుప్త | రచన, దర్శకత్వం: ఎస్. కె. ప్రభాకర్

ప్యాలెస్-హైదరాబాద్ | అజంతా-సికిందరాబాద్

శుక్ర, శని, ఆదివారాలు [24, 25, 26 తేదీలు]

4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 | 8 ఆటలు: 8-30, 6-30, 9-30

సోమవారం 27 వ తేదీనుంచి ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 | సోమవారం 27 వ తేదీనుంచి 2 ఆటలు: 6-30, 9-30

(Trupix) -ద్వారకా పిక్చర్స్ రిలీజ్-

పురజనుల కోరికపై 22-4-59వరకు పొడిగించబడినది

సెసిల్ బి. డిమిల్లీ సమర్పించు

దిటెన్ కమాండ్‌మెంట్స్

"THE TEN COMMANDMENTS"

ఆటల సమయాలు: ఉ॥ 10-30, సా॥5-00, 9-15

PLAZA ప్లాజా సికిందరాబాద్ ఫోన్: 6555

22-4-59 న ఉదయం 10-30 కు స్త్రీలకు ఆఖరిసారిగా ప్రత్యేక ఆట

నేడే చూడండి! నేడే చూడండి!!

పండితులను, పామరులను ఆనందడోలల నోలలాడిస్తున్న చిత్రం

విభవ్ ప్రొడక్షన్స్‌వారి

జయవిజయ

నిర్మాత, దర్శకుడు... బి. విఠలాచార్య

తారాగణం: కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల, మిక్కిలినేని, ముక్కామల, బాలకృష్ణ, ఎ.వి. సుబ్బారావు, రమాదేవి, ఎ. ఎల్. నారాయణ, ఎమ్.వి.ఎస్.ఆచార్య, సువర్ణలత

చిత్రటాకీస్ సికిందరాబాద్ | రాహత్ మహల్ హైదరాబాద్

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30

లక్ష్మి-వరంగల్

-పూర్ణారిలీజ్-